## పాడి రైతుల సంక్షేమమే విశాఖ డైరీ లక్ష్యం : డైరీ డైరెక్టర్ చిటికెల రాజకుమారి



గొలుగొండ జులై 13, ప్రభాతవార్త

విశాఖ డైరీ అను నిత్యం పాడి రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తుందని డైరీ డైరెక్టర్ చిటికెల రాజకుమారి అన్నారు. శ్రీరాంపురం పాల సేకరణ కేంద్రంలో శనివారం రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాడి రైతు సుభక్షంగా ఉంటేనే డైరీ మనుగడ ఉంటుందని అన్నారు. రైతులకు అన్ని విధాల ఆరోగ్య భీమా, పాడి బీమా కల్పిస్తుందని తెలిపారు. రైతులు తమ పాలను పాల సేకరణ కేంద్రంలో పోయాలని అన్నారు. సేకరణ కేంద్రం వద్ద బయట వ్యక్తులకు విడిగా పాలు అమ్మవద్దని సూచించారు. సొసైటీ సంక్షేమం కోసం, మెరుగైన పాల ఉత్పత్తి కోసం అన్నిత్యం పాటు పడుతుందని బ్రాంచ్ మేనేజర్ వీర్రాజు అన్నారు. చీపురుపల్లి శ్రీరామ మూర్తి పాడిగే మృతి 50,000 బీమా చెక్కును అందజేశారు. అలాగే తొమ్మిది మంది రైతులకు నూతనంగా ఆవులు కొనుగోలుకు ఒక్కొక్కరికి అరవై వేలు చొప్పున 5,40,000 చెక్కును పంపిణీ చేశారు. పాలు ఉత్పత్తి పెరగాలని తద్వారా రైతులకు కూడా మేలు చేకూరుతుందని అన్నారు. అధ్యక్షుడు రవి, సూపర్వైజర్ జగదీష్, సొసైటీ సెక్రటరీ గోవింద, హెల్పర్ మురళి, పాడి రైతులు పాల్గొన్నారు.

## దార్లపూడి కే.జి.బి.వి బాలికల వసతి గృహంలో దరఖాస్తులకు ఆహ్వానం

ఎస్.రాయవరం, ప్రభాతవార్త



మండలంలో దార్లపూడి జిల్లా పరిషత్ హై స్కూల్ అనుబంధంగా ఉన్న టైప్ 4 కేజీబివి బాలికల వసతి గృహము నందు 100 సీట్లకు గాను విద్యార్థినులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు టేకు జాన్ మెతుషెల తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 9వ తరగతికి 25 సీట్లు,10 వ తరగతికి 25 సీట్లు, ఇంటర్ మొదటి సంవత్సరంనకు 25 సీట్లు, ద్వితీయ సంవత్సరమునకు 25 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు .ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థినులకు వసతి గృహంలో ఉండి చదువుకునే అవకాశం కలదన్నారు. దీనిలో భాగంగా వసతి గృహంలో వార్డెన్‌గా ఉద్యోగం చేయుటకు డిగ్రీ, బి.ఎడ్. అర్హతలు కలిగిన మహిళల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. ట్యూటర్ పోస్ట్‌కి బిఎస్‌సి మ్యాథ్స్, బి.ఎడ్ అర్హతలు కలిగిన మహిళల నుండికూడా దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందన్నారు.

## వ్యవసాయ మోటార్లు కాలిపోకుండా చర్యలు చేపట్టాలి : జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు



ఎస్.రాయవరం, ప్రభాతవార్త

మండలంలో ధర్మవరం అగ్రహారం రెవెన్యూ పరిధిలోని గల రైతులు వ్యవసాయ మోటర్లు కాలిపోకుండా చర్యలు చేపట్టాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ ఏ.ఇ.గోపికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్రహారం గ్రామంలో నేరెళ్ళ నర్సింగరావు తండ్రి రామారావు భూమిలో గల ట్రాన్స్ ఫార్మర్ కలదు.ఆ ట్రాన్స్ ఫార్మర్ నుండి (1) వెదుళ్ళ అప్పలరాజు తండ్రి జీడికియ్య అనే తాతబ్బాయి (సర్వీసు నెంబర్ : 127)(2). మొగిలి మహేశ్వరమ్మ, భర్త సన్యాసిరావు (సర్వీసు నెంబర్:54),(3). పేరెడ్డి భూలక్ష్మి భర్త వీర్రాజు (సర్వీసు నెంబర్:99),(4). కలిగట్ల సూర్యనారాయణ తండ్రి వెంకునాయుడు (సర్వీసు నెంబర్:38) సంబంధించిన భూములకు గల విద్యుత్ మోటార్లుకు సంబంధించిన, స్తంబాలు వైర్లుపై కొబ్బరి చెట్లు కొమ్మలు రాలి పడటం, వలన విద్యుత్ వైర్లు కలిసి పోయి, వైర్లు స్ట్రీపు అయి పోయి విద్యుత్ మోటార్లు కాలిపోతున్నాయని, ఇప్పటికే అనేక పర్యాయాలు మోటార్లు కాలిపోవడం జరిగిందని అంతే కాకుండా గత సంవత్సరం విద్యుత్ స్తంభాలు నుండి వైరు తెగిపడి కర్రి ఈశ్వరరావు తండ్రి అప్పన్న గేదె చనిపోవడం జరిగిందన్నారు. అధికారులు వెంటనే స్పందించి, స్తంభాలు మధ్య గల విద్యుత్ వైర్లు తొలగించి, సింగల్ వైరు (బొద్దు) వేసి రైతులను ఆదుకోవాలన్నారు. ఏ.ఇ గోపి స్పందించి, ఈ సమస్య త్వరలోనే పరిష్కరిస్తామనిహామీ ఇచ్చారు. రైతు నాయకులు కర్రి శీనిబాబు, రైతులు అందె అంజి, పి.బాబూరావు,వై.త్రిమూర్తులు, ఎం.ప్రకాష్‌రావు, ఎం.సంజీవరావు, కె.సూర్యనారాయణ, ఎం.శ్రీనువాసరావు ఉన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం

### ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ -ఇంటింటి ఓటరు నమోదు'పై జనసేన బూత్ కో -ఆర్డినేటర్ల సమావేశం -వైఎస్సార్‌సీపీ విమర్శలపై ధ్వజమెత్తిన ఎమ్మెల్యే

ఎలమంచిలి, జూన్ 13, ప్రభాతవార్త



నియోజకవర్గంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా జనసేన పార్టీ శ్రేణులు, కూటమి బూత్ లెవల్ ఏజెంట్లు బాధ్యతాయుతం గా పనిచేయాలని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పిలుపు నిచ్చారు. రాంబిల్లి మండలంలోని వెంకటాపురం జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన జనసేన పార్టీ ఎస్ఐఆర్ కార్యక్రమం పై బూత్ కోఆర్డినేటర్లు, కార్యకర్తలతో ఆయన ఒక ముఖ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ జూన్ 15 నుంచి జూలై 14 వరకు నిర్వహించనున్న 'ఇంటింటి ఓటరు నమోదు' కార్యక్రమంలో ప్రతి బీఎల్ఏ పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి బూత్ పరిధిలో ఓటరు నమోదు ప్రక్రియ పారదర్శకంగా, పకడ్బందీగా జరగాలి. బూత్ లెవల్ అధికారులతో కూటమికి చెందిన బీఎల్ఏలు నిరంతరం సమన్వయం చేసుకోవాలి. కూటమి ఏజెంట్లు ధృవీకరించి సంతకం చేసిన తర్వాతే ఓటరు నమోదు ప్రక్రియ పూర్తవుతుంది కాబట్టి, ఎక్కడా ఎలాంటి లోపాలు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. గ్రామస్థాయిలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేయడంలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలని ఆయన కోరారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, నిరంతరం గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రెండేళ్ల అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధం గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో రోడ్లు, కాలువలు, డ్రైనేజీలు వంటి మౌలిక సదుపాయాలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయని ఎమ్మెల్యే విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణంతో పాటు అచ్యుతాపురం – అనకాపల్లి రహదారి అభివృద్ధి వంటి కీలక పనులకు నిధులు తీసుకువచ్చి వేగంగా అభివృద్ధి చేపడుతున్నామని వివరించారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి అనేది శూన్యం. అందుకే వారి నాయకుడు జగన్ మోహన్ రెడ్డి కేవలం 11 సీట్లకు పరిమితమై, అసెంబ్లీకి కూడా రాకుండా ముఖం చాటేశారు. అలాంటిది వేరెక్కడ నుంచో వచ్చి ఇక్కడ వెన్నుపోటు రాజకీయాలు చేస్తుంటే నమ్మడానికి ప్రజలు అమాయకులు కారు. ప్రభుత్వ భూములను కబ్జా చేయడం వైఎస్సార్‌సీపీ నాయకులకు వెన్నతో పెట్టిన విద్య అని దుయ్యబట్టారు. ?కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ రెండు సంవత్సరాలలో జరిగిన అభివృద్ధిని పబ్లిక్‌గా స్టాల్స్ వేసి చూపిస్తానని, దీనిపై ఏ డిబేట్ (చర్చ) కైనా తాను సిద్ధమని ఎమ్మెల్యే సవాల్ విసిరారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేకే వైఎస్సార్‌సీపీ నాయకులు నిరాధార విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రగతికి, నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం సహకారం అందిస్తున్న దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్రానికి మరిన్ని నిధులు, అభివృద్ధి ప్రాజెక్టులు తీసుకువచ్చి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నాలుగు మండలాలకు చెందిన జనసేన పార్టీ ముఖ్య నాయకులు, వీర మహిళలు, బూత్ కోఆర్డినేటర్లు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెరువుల అభివృద్ధితో ఆనందపురం, గండిగుండం గ్రామాలకు కొత్త శోభ

### వాకింగ్ ట్రాక్స్, ఓపెన్ జిమ్‌లు, బోట్ షికారుకు ఏర్పాట్లు



ఆనందపురం, జూన్ 13, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన వినోద, ఆరోగ్య సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో చెరువుల అభివృద్ధి, సుందరీకరణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు ఆదేశాల మేరకు శనివారం భీమిలి ఇంచార్జ్ చిక్కాల విజయ్ బాబు ఆనందపురం మండలంలోని గండిగుండం గ్రామంలో గౌరువాని చెరువు, ఆనందపురంలోని పూర్లవాని చెరువులో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువుల సుందరీకరణతో పాటు ప్రజలకు ఉపయోగపడే ఆధునిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించినట్లు తెలిపారు. చెరువుల చుట్టూ అందమైన వాకింగ్ ట్రాక్స్, విశ్రాంతి కోసం సిట్టింగ్ ఏరియాలు, యువత మరియు వృద్ధుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఓపెన్ జిమ్‌లు, సందర్శకులను ఆకట్టుకునే విధంగా బోట్ షికారు (బోటింగ్) సదుపాయం ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా పచ్చదనం పెంపొందించే చర్యలతో పాటు అలంకార మొక్కల పెంపకం, విద్యుత్ దీపాల ఏర్పాటు, పరిశుభ్రత నిర్వహణ వంటి పనులు కూడా చేపడుతున్నట్లు తెలిపారు. ఈ అభివృద్ధి పనులు పూర్తయితే చెరువులు కేవలం నీటి వనరులుగానే కాకుండా కుటుంబాలతో విహరించేందుకు అనువైన పర్యాటక, వినోద కేంద్రాలుగా మారనున్నాయని పేర్కొన్నారు. పనులు వేగంగా సాగుతున్నందుకు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అభినందనలు తెలియజేసినట్లు విజయ్ బాబు తెలిపారు. నిర్ణీత గడువులో పనులను పూర్తి చేసి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించినట్లు చెప్పారు. మండల పార్టీ అధ్యక్షుడు తాట్రాజు అప్పారావు, శొంఠ్యాం పీఏసీఎస్ అధ్యక్షులు గంద్రెడ్డి సోమునాయుడు, మదపాడ శ్రీను, శ్రీనివాసు, సీనియర్ నాయకులు శ్రీకాంత్ రాజు, సురాల సత్యవర ప్రసాద్, ఎంపీటీసీ కృష్ణ, మహంతి శివాజీ, షిణగం రామారావు, లొడగల వెంకట రమణ, అంగటి రాము, రెడ్డి బాబు, నర్సింగరావు, లక్ష్మణమూర్తి, కర్రోతు సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న రహదారికి మోక్షం

### ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన కాలనీవాసులు



ఎలమంచిలి, జూన్ 13, ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని పట్టణములోని శివాలయం రామాలయం ఎదురుగా ఉన్న రహదారి ప్రజలకు, భక్తులకు తీవ్ర ఇబ్బందులు గురయ్యే వారు. ఈ సమస్యను ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ దృష్టికి ఆ ప్రాంత వాసులు శివాలయం రామాలయం భక్తులు తీసుకెళ్లగా ఎమ్మెల్యే సుందర విజయకుమార్ తక్షణం ఆ రోడ్డును నిర్మించాలంటూ మున్సిపాలిటీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో శనివారం రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు. ఆ ప్రాంతవాసులు ఎమ్మెల్యే సుందర విజయకుమార్కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా అధికారుల చుట్టూ నాయకులు చుట్టూ తిరుగుతున్న రోడ్డు నిర్మాణానికి మోక్షం రాలేదని, ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ దృష్టికి తీసుకు వెళ్ళగానే రోడ్డు నిర్మాణం చేపట్టడం, అభివృద్ధి మీద ఆయనకున్న పట్టుదలే దీనికి నిదర్శనం అని ఆ ప్రాంత వాసులు అంటున్నారు.

## స్టీల్‌ప్లాంట్ కార్మికుడు సూరిబాబు మృతిపై ఎమ్మెల్యే పల్లా సంతాపం



గాజువాక,జూన్ 13,ప్రభాతవార్త

విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ఇటీవల జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందు తున్న ఒప్పంద కార్మికుడు సూరిబాబు శనివారం మృతి చెందారు. ఆయన మృతి పట్ల గాజువాక శాసన సభ్యుడు, తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే పల్లా కేజీహెచ్‌కు చేరుకుని, సూరిబాబు పార్థివదేహానికి నివాళులర్పించారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పోస్ట్‌మార్టం సహా అధికారిక ప్రక్రియలు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులతో మాట్లాడి స్వయంగా పర్యవేక్షించారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం, యాజమాన్యం తరఫున అందాల్సిన ఆర్థిక సహాయంతో పాటు కేంద్ర మంత్రి ప్రకటించిన విధంగా కుటుంబంలో ఒకరికి పర్మినెంట్ ఉద్యోగం త్వరగా అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్మికుల భద్రతకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం మరిన్ని భద్రతా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

## రామకృష్ణాపురంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఆరిలోవ, జూన్ 13, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం స్థానిక 13వ వార్డు రామకృష్ణాపురం గ్రామంలో తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, జోనల్ కమిషనర్ శివప్రసాద్‌తో కలిసి పూజా కార్యక్రమాలతో శనివారం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సుమారు 46 లక్షలు రూపాయలు జీవీఎంసీ నిధులతో సిసి రోడ్లు, కాలువల పనులు అదేవిధంగా ఈ గ్రామంలో సుమారు 5 లక్షల రూపాయలు జీవీఎంసీ నిధులతో విద్యుత్ స్తంభాలు కూడా ఏర్పాటు చేశామని, తెలుగుదేశం పార్టీ అంటేనే సంక్షేమం,అభివృద్ధికి మారుపేరన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఇంజనీరింగ్ వర్క్స్ ఈఈ గంగాధర్, డిఈ చంద్రమౌళి, వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు, మాజీ కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ, విశాఖ పార్లమెంట్ కమిటీ అధికార ప్రతినిధి పొత్రకాండ ధర్మారావు,వార్డు ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలస్వామి, మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి, ఉపాధ్యక్షులు మారిక జక్కన్న, జనసేన అధ్యక్షులు నీలి పైడిరాజు, పార్టీ సీనియర్ నాయకులు యల్లమిల్లి సురేష్, డోలా భవిరీడుతో పాటు డా.బి.ఆర్ అంబేద్కర్ గ్రామ అభ్యుదయ సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## యోగ సాధన ద్వారా ఆరోగ్య పరిరక్షణ సాధ్యమవుతుంది : విమ్స్ డైరెక్టర్ మన్మధరావు



ఆరిలోవ, జూన్ 13, ప్రభాతవార్త

రోజు యోగా సాధన ద్వారా ఆరోగ్య పరిరక్షణ సాధ్యమవుతుందని విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విమ్స్) డైరెక్టర్ డాక్టర్ వి మన్మధరావు అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శనివారం యోగాసనాలను విమ్స్ ఆసుపత్రి నందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరి రోజువారి కార్యక్రమంలో యోగాను అలవాటు చేసుకోవడం ద్వారా శారీరక మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు అన్నారు. ఉరుకులు పరుగులు తీస్తున్న నేటి తరంలో యోగ అనేది ఆరోగ్యానికి ఎంతో కీలకమన్నారు.. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ కుమార్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ మనోజ్ కుమార్, వైద్యులు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

### ఐఎన్‌టియుసి నేత మంత్రి రాజశేఖర్

గాజువాక,జూన్ 13,ప్రభాతవార్త




విశాఖ స్టీల్ ప్లాంట్లో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలను ఇంటుక్ నేత రాజశేఖర్ శనివారం పరామర్శించారు. నిర్వహణ పనులు జరుగుతుండగా అనుకోకుండా ద్రవ ఉక్కు లీక్ కావడంతో కార్మికులు తీవ్రంగా గాయపడి ప్రాణాలు కోల్పోయినట్లు ఆయన తెలిపారు. మృతుల కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటామని, పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసకోవాలి డిమాండ్ చేశారు.

## పిల్లలకు విద్యతో పాటు సంస్కారం అవసరం : డిఎస్పి మల్ల శేషు



విశాఖపట్నం జూన్ 13 ప్రభాతవార్త

ఆట పాటలతో విద్యా కుసుమాలను తీర్చి దిద్దే ప్రయత్నం అభినందనీయం అని డిఎస్పీ మల్ల శేషు పేర్కొన్నారు. శనివారం లిటిల్ బట్టర్ ఫ్లైస్ చిన్ని పిల్లల ప్లే స్కూల్ ను డీఎస్పీ మల్ల శేషు ప్రారంభించారు. బట్టర్ ఫ్లైలుగా, బెలూన్లు గేమ్స్, డ్రాయింగ్, పెయింటింగ్, బెలూన్ ఆర్ట్స్, రెయిన్ బో గేమ్స్, బటర్ఫ్లై క్రాఫ్ట్ వంటివి పిల్లలతో చేయించి వారిలో ఇన్పిరేషన్ కలిగించడం ప్రశంసనీయం అన్నారు. చిన్ని వయస్సులోనే పిల్లలకు పాటలు, ఆటలతో కూడిన ఫౌండేషన్ వారిలో స్ఫూర్తి దినదినాభివృద్ధి చెందేందుకు దోహదపడుతుందన్నారు. సీబీసీఐడీ సర్కిల్ ఇన్స్పెక్టర్ కొణతాల సంతోష్ నాయుడు, ఎయుడిఎ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు ప్రత్యేక అతిథిగా మాట్లాడుతూ పిల్లల్లో సృజన వారి చిన్న వయసు నుండే పెంచే ప్రయత్నం చేయడం అభినందనీయం అన్నారు. మాజీ కార్పొరేటర్ రవి రాజు, ఆల్ఫైనిట్స్ మెకానికల్ ఇంజనీర్ కె.సూర్య అప్పారావు, సీబీఐ సబ్ ఇన్స్పెక్టర్ ఎన్. రాంబాబు, ఎంఐ డబ్ల్యూటి మహిళా విభాగం అధ్యక్షురాలు మల్ల లక్ష్మీ లు మాట్లాడుతూ లిటిల్ చిల్డ్రన్ కి లిటిల్ బుట్టెర్ఫ్లైజ్ ప్లే స్కూల్ డే కేర్ సెంటర్ సీతం పేట ప్రాంతీయులకు గొప్ప వరం అన్నారు. ఎంఎస్ఎంఇ జెడ్ శిక్షకకులు ఎం.వి.కిశోర్, ఎన్.హారిక, కె.ఇందిరా ప్రియదర్శినిల నేతృత్వంలో కిడ్స్ ప్లే స్కూల్ డే కేర్ సెంటర్ దిన దినాభివృద్ధి చెందాలని వక్తలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పిల్లలు ఆటపాటలతో మురిపించారు. ఈ సందర్భంగా ప్లే స్కూల్ తరపున సీతంపేట పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటారు, ఉచితంగా పంపిణీ చేశారు.

## ఓటు హక్కుపై లీగల్ సెల్ దృష్టి పెట్టాలి

### -గాజువాక వైకాపా సమన్వయ కర్త తిప్పల దేవన్‌రెడ్డి

గాజువాక, జూన్ 13,ప్రభాతవార్త



ఓటు అనేది రాజ్యాంగం కల్పించిన హక్కని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందేలా వైకాపా లీగల్ సెల్ సభ్యులు బాధ్యత తీసుకోవాలని గాజువాక నియోజకవర్గ ఇంచార్జ్ తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో ప్రతినిధులు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. నిన్న జరిగిన కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు గాను దేవన్‌రెడ్డికి శాలువా కప్పి, పూల మొక్కను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 15 నుంచి ప్రారంభం కానున్న 'ఎస్ ఐ ఆర్' కార్యక్రమంలో న్యాయవాదుల పాత్ర చాలా కీలకమన్నారు. నియోజకవర్గంలో ఓటు నమోదు ప్రక్రియలో ఎలాంటి చట్టపరమైన సమస్యలు తలెత్తినా, లీగల్‌గా వాటిని పరిష్కరించి ప్రజలు ఓటు హక్కు వినియోగించుకునేలా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి, గాజువాక బార్ అసోసియేషన్ మహిళా ప్రతినిధి అండిబోయిన లక్ష్మి, గిల్బర్ట్, పాటి వి.వి. రవికుమార్, కోటా లక్ష్మణరావు, పల్లా సతీష్, తుంపల శ్రీను తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## మార్వాడీ సమ్మేళన్ నూతన కార్యవర్గం బాధ్యతల స్వీకరణ




గాజువాక,జూన్ 13,ప్రభాతవార్త

గాజువాక మార్వాడీ సమ్మేళన్ నూతన కార్యవర్గం శనివారం గాజువాకలోని ఓ ఫంక్షన్హాల్లో జరిగిన కార్యక్రమంలో ఘనంగా బాధ్యతలు స్వీకరించింది. సంస్థ జాతీయ అధ్యక్షుడు పవన్ కుమార్ గోయంకా నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఆయన మాట్లాడుతూ 1935లో కలకత్తాలో ప్రారంభమైన తమ సంస్థ తొమ్మిది దశాబ్దాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు అందించిందని గుర్తుచేశారు. జాతీయ ప్రధాన కార్యదర్శి కేదార్‌నాథ్ గుప్తా, రాష్ట్ర అధ్యక్షుడు ఓం ప్రకాష్ అగర్వాల్ తదితర జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. నూతన అధ్యక్షుడిగా మాలి విజయ్ రాజ్, ఉపాధ్యక్షులుగా దేవాసి కూప రామ్, చౌదరి హిమ్తారం, శర్మ కైలాష్ చంద్ బాధ్యతలు చేపట్టారు. కార్యదర్శిగా రాజ్‌పురోహిత్ జోగ్ సింగ్, సంయుక్త కార్యదర్శిగా మంగళ్ పి.ధర్మేంద్ర, కోశాధికారిగా శర్మ రాజేష్ నియమితులయ్యారు. వీరితో పాటు మరో 26 మంది కార్యవర్గ, సాధారణ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు.

## 104 పరుగుల తేడాతో భీమవరం బుల్స్ భారీ విజయం

### 115 పరుగులకే వైజాగ్ జట్టును మట్టి కరిపించిన భీమవరం -బ్యాటింగ్ బౌలింగ్లో భీమవరం ఆల్ రౌండ్ షో -ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా బి.యశ్వంత్

విశాఖపట్నం, జూన్ 13 ప్రభాతవార్త



ఏసీఏ వీడీసీఏ క్రికెట్ స్టేడియం విశాఖపట్నం వేదికగా ఏపీఎల్ 2026 సీజన్ 5 డే 5లో మొదటి మ్యాచ్ భీమవరం బుల్స్ మరియు సింహాద్రి వైజాగ్ లయన్స్ జట్లు తలపడ్డాయి మొదటిగా టాస్ గెలిచిన వైజాగ్ జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది మొదటిగా బ్యాటింగ్ చేసిన భీమవరం బుల్స్ జట్టు ఆది నుంచే దాటిగా ఆడడం ప్రారంభించింది జట్టు ఓపెనర్ రేవంత్ రెడ్డి 34 బంతుల్లో 58 పరుగులు రెండు సిక్సర్లతో అదరగొట్టాడు , మిడిల్ ఆర్డర్ బ్యాటర్ బి సాత్విక్ 29 బంతుల్లో 63 8 సిక్సర్లతో విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడి నిర్ణీత 20 ఓవర్లలో భీమవరం జట్టు 219 పరుగుల భారీ లక్ష్యాన్ని వైజాగ్ ముందు ఉంచింది ఏ దశలో కూడా భీమవరం బ్యాటర్లను వైజాగ్ జట్టు బౌలర్లు కట్టడి చేయలేకపోయారు అటు వైజాగ్ బౌలర్లలో విజయ్ మరియు వినయ్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు అనంతరం బ్యాటింగ్కు దిగిన సింహాద్రి వైజాగ్ లయన్స్ జట్టు ఏ దశలో కూడా బ్యాటింగ్ పై ప్రభావం చూపలేకపోయింది ఓపెనర్లు మిడిల్ ఆర్డర్ లోయర్ ఆర్డర్ ప్రతి ఒక్క బ్యాట్స్మెన్ కూడా వచ్చిన వారు వచ్చినట్టుగా పేవిలియన్ కు క్యూ కట్టారు ఆ టీంలో మహిప్ కుమార్ 24 బంతుల్లో 36 పరుగులు నాలుగు ఫోర్లు ఒక సిక్సర్, మాత్రమే టాప్ స్కోరర్ మిగిలిన వారంతా సింగిల్ డిజిట్ కే పరిమితమయ్యారు దీంతో ఆ జట్టు 17.5 ఓవర్లలో 115 పరుగులకే ఆల్ అవుట్ అయింది దీంతో వైజాగ్ జట్టు ఇంతవరకు సీజన్లో మూడు మ్యాచ్లు ఆడిన ఖాతా తెరవలేదు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా బి యశ్వంత్ ఎంపికయ్యారు.

## వృద్ధుడు అదృశ్యం



ఆరిలోవ, జూన్ 13, ప్రభాతవార్త

ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో 68 సంవత్సరాల వయసు గల వృద్ధుడు అదృష్టమైనట్లు హెడ్ కానిస్టేబుల్ రమణ తెలిపారు. కుటుంబ సభ్యురాలు ఎం.చంద్రిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంజీవ్ నగర్ కాలనీ విశాలాక్షి నగర్‌లో నివాసముంటున్న పల్లా సోంబాబు అనే వృద్ధుడు ఇంటి నుండి బయటికి వెళ్లి రోజులు గడుస్తున్న తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు, స్నేహితులు ఇళ్లలకు వెళ్లి వెతికినా ఆచూకీ లభించకపోవడంతో ఆ కుటుంబీకులు పోలీసులను ఆశ్రయించారు. అయితే ఈ వృద్ధుడికి మతిస్థిమితం సరిగ్గా లేదని పోలీసులు తెలిపారు. ఎవరికైనా ఆచూకీ తెలిసినట్లయితే ఆరిలోవ పోలీస్ స్టేషన్కు ఫోన్ నెంబర్లు 9490617918, 8328555549లకు సంప్రదించాలని సీఐ ఉమామహేశ్వరావు కోరారు.

## ఆంగ్ల వార్తాపత్రిక పఠనంపై విద్యార్థులకు అవగాహన

విశాఖపట్నం, జూన్ 13, ప్రభాతవార్త



వీఎంఆర్‌డీఏ చిల్డ్రన్స్ అరేనాలో ఆంగ్ల వార్తాపత్రిక పఠనంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సీనియర్ ఐఆర్ఎస్ అధికారి ఈదర రవికిరణ్ ముఖ్య నిర్దేశకులుగా వ్యవహరించారు. ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతిరోజూ వార్తాపత్రిక చదవడం అనే అలవాటు ఒక మల్టీవిటమిన్ టాబ్లెట్ వంటిదని రవికిరణ్ పేర్కొన్నారు. ఆంగ్ల భాషా నైపుణ్యాన్ని మెరుగుపరచడంతో పాటు, సమకాలీన పరిణామాలపై అవగాహన పెంపొందించుకోవడానికి వార్తాపత్రిక పఠనం ఎంతో ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. సమాజం పట్ల బాధ్యతాయుతమైన దృక్పథాన్ని యువతలో పెంపొందించేందుకు వికసిత భారత్ దిశగా ఇది దోహద పడుతుందని వివరించారు. ఇంగ్లీష్ సహా ఏ ఇతర భాషనైనా నేర్చుకోవడానికి మాతృభాష బలమైన పునాది అని ఆయన తెలిపారు. వ్యాకరణ నియమాల జ్ఞానం కంటే పుస్తకాలు, వార్తాపత్రికలు విరివిగా చదవడం, న్యూస్ వీడియోలు, డాక్యుమెంటరీల ద్వారా విరివిగా ఇంగ్లీష్‌ను చదవడం, వినడం మరింత ప్రయోజన కరమని సూచించారు. ప్రస్తుత కృత్రిమ మేధస్సు నమూనాల మాదిరిగానే, మానవ మెదడు కూడా వ్యాకరణ నియమాల ద్వారా కాకుండా వాక్యాల్లోని పదాల పాటర్న్ అమరికను గుర్తించడం ద్వారా సహజంగా నేర్చుకుంటుందని ఆయన వివరించారు. కార్యక్రమంలో పలువురు విద్యార్థులు వార్తాపత్రికలలోని వాక్యాలను ఉత్సాహంగా చదివారు. వాటిలోని క్లిష్టమైన పదాల అర్థాలు, వాడకంపై జరిగిన చర్చలో పాల్గొన్నారు. బాల వికాస్ ఫౌండేషన్ గౌరవ కార్యదర్శి నరవ ప్రకాశ రావు, వీఎంఆర్‌డీఏ సీఏఓ హరిప్రసాద్ మాట్లాడుతూ, ఛైర్పర్సన్ ఎంవి ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్ నిర్దేశకత్వంలో వీఎంఆర్‌డీఏ చిల్డ్రన్స్ అరేనాలో పిల్లల కోసం ఇలాంటివి మరెన్నో కార్యక్రమాలను రాబోయే నెలల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ఘనంగా మెలోడీ క్రియేటర్స్ 26వ వార్షికోత్సవం



విశాఖపట్నం జూన్ 13 ప్రభాతవార్త

డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో మెలోడీ క్రియేటర్స్ 26వ వార్షికోత్సవం, స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి నటుడు బాలకృష్ణ పుట్టిన రోజు సందర్భం గా అధ్యక్షులు సిహెచ్వి సత్యనారాయణ, కార్యదర్శి ఎంవి రాజశేఖర్, కన్వీనర్ కదలి సారధ్యంలో కళాభిమానుల మధ్య ఘనంగా జరిగింది. కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ పారిశ్రామికవేత్త ప్రేమసమాజం అధ్యక్షులు మట్టపల్లి హనుమం తరావు జ్యోతిని వెలిగించి మెలోడీ క్రియేటర్స్ 26వ వార్షికోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన సభికులను ఉద్దేశించి ప్రసంగిస్తూ స్వర్గీయ ఎన్టీఆర్ నటుడిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా తెలుగు భాష తెలుగుజాతి అభివృద్ధికి వెలకట్టలేని సేవలందించి తెలుగువారి ఆరాధ్య దైవంగా బహుముఖ ప్రజ్ఞా శాలిగా నిలిచారని పేర్కొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలో విశాఖలో మెలోడీ క్రియేటర్స్ సంగీత సంస్థకు ఘన కీర్తి ఉందని తెలిపారు. సంస్థ ద్వారా చక్కని కార్యక్రమాలను చేపడుతున్న నిర్వాహకులను అభినందించారు. గౌరవ అతిథులుగా రమేష్ చంద్ జైన్, డి.దివాకర్ ప్రత్యేక ఆహ్వానితులుగా కొణతాల రాజు, అరుణకాంత్, వి.జవహర్ పాల్గొని ప్రసంగించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి ఎంవి రాజశేఖర్, కన్వీనర్ కదలి వీరస్వామి మరియు వి ప్రభాకర్, ఎంఎస్ మాధవ్ పాల్గొన్నారు.

### సినీ సంగీత విభావరి

26 వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటుచేసిన సినీ సంగీత విభావరిలో గాయని గాయకులు కదలి, సత్యనారాయణ, ప్రభాకర్, మాధవ్, సురేష్ కన్నా, అరుణ్ కుమార్, విశ్వనాథఫణీంద్ర, రాము, శ్రీ వాత్సవ్, దేవరాజ్, ప్రసాద్, జ్యోతి భారతి, నిహారిక, నమ్రత, సత్య శ్రీ, పావని, లక్ష్మీ ప్రియ, మౌనిక, హర్షిత ఎన్టీఆర్ మరియు బాలకృష్ణ నటించిన పలు తెలుగు చలన చిత్రాలలోని గీతాలను మధురంగా ఆలపించారు.

## రుషికొండ బ్లూ ఫ్లాగ్ బీచ్‌ను సందర్శించిన విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిషోర్

విశాఖపట్నం: జూన్ 13 ప్రభాత వార్త



రుషికొండ బ్లూ ఫ్లాగ్ బీచ్‌ను, అక్కడ నిర్వహిస్తున్న సాహస క్రీడల (అడ్వెంచర్ స్పోర్ట్స్) కార్యకలాపాలను, ఏపీటీడీసీ సమాచార, రిజర్వేషన్ కౌంటర్‌ను విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిషోర్ శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ స్థాయి గుర్తింపు ఉన్న రుషికొండ బ్లూ ఫ్లాగ్ బీచ్‌ను ఎల్లప్పుడూ అత్యంత పరిశుభ్రంగా, పచ్చదనంతో ఉట్టిపడేలా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. బీచ్‌కు వచ్చే పర్యాటకుల వాహనాల కోసం సరైన పార్కింగ్ సదుపాయాన్ని కల్పించాలని, అలాగే ఇక్కడికి విచ్చేసే సందర్శకుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ తగిన ముందస్తు జాగ్రత్తలు, రక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ఈ పర్యటనలో కలెక్టర్‌తో పాటు ఏపీటీడీసీ డీవీఎం జీవీబీ జగదీష్, జీవీఎంసీ మధురవాడ జోనల్ కమిషనర్ వి.అయ్యప్పనాయుడు, స్వచ్ఛఆంధ్రా కార్పొరేషన్ డైరెక్టర్ పీజీ సర్వీసెస్ ప్రతినిధి నాగలక్ష్మి తదితర అధికారులు పాల్గొన్నారు.

## యోగాను పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలి : ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ



అనకాపల్లి జూన్ 13, ప్రభాతవార్త

జూన్ 21న జరగనున్న 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని యోగాంధ్ర--2026 ఆధ్వర్యంలో అనకాపల్లి గవరపాలెంలోని ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థాన ప్రాంగణంలో శనివారం ఉదయం నిర్వహించిన యోగా సాధన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పాల్గొని యోగా అభ్యాసం చేశారు. యోగ సాధకులు వివిధ యోగా విన్యాసాలను ప్రదర్శించగా, చిన్నారులు పాటలతో కూడిన యోగా ప్రదర్శనలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ, యోగాను కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా విద్యార్థుల పాఠ్యాంశాల్లో భాగంగా చేర్చి, ఇతర సబ్జెక్టుల మాదిరిగానే పరీక్షలు నిర్వహించే విధానాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు. యువతలో పెరుగుతున్న వ్యసనాలు, మొబైల్ ఫోన్‌లకు బానిసత్వం, నైతిక విలువల క్షీణత వంటి సమస్యలను అధిగమించాలంటే చిన్ననాటి నుంచే యోగా, నైతిక విలువలు, భారతీయ సంస్కృతి సంప్రదాయాలను బోధించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అనకాపల్లిని పైలట్ ప్రాజెక్టుగా తీసుకుని ప్రభుత్వ పాఠశాలల్లో యోగా బోధనను విస్తరించే దిశగా చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. యోగా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత, సానుకూల ఆలోచనా విధానాన్ని పెంపొందిస్తుందని, తాను ప్రతిరోజూ యోగా, ప్రాణాయామం, ధ్యానం చేస్తానని తెలిపారు. డయాబెటిస్, రక్తపోటు వంటి జీవనశైలి వ్యాధులను నివారించడంలో యోగా, శారీరక శ్రమ, సమతుల్య ఆహారం కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఆరోగ్యం కంటే విలువైన సంపద మరొకటి లేదని, ప్రతి కుటుంబంలో యోగాను నిత్యజీవితంలో భాగంగా చేసుకుని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జూన్ 21న బొజ్జన్నకొండ సమీపంలో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే జిల్లా స్థాయి అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డీసీ సుజాత , జీవీఎంసీ ఇన్‌చార్జ్ కమిషనర్ లక్ష్మీ తులసి , శ్రీ నూకంబిక దేవస్థానం ఛైర్మన్ పీలా నాగ శ్రీను , డైరెక్టర్లు, దేవస్థానం ఈవో శ్రీధర్ , డీఈలు, ఏఈలు, వైద్యులు, దేవాలయ సిబ్బంది, యోగా శిక్షకులు, సాధకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గొడ్డలి పార్టీ అరాచకం నుండి కూటమి వికాసం వైపు- మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్

అనకాపల్లి జూన్ 13, ప్రభాతవార్త



5 ఏళ్ల వైకాపా పాలన విధ్వంసం, అరాచకాలు నుండి రాష్ట్రాన్ని ప్రగతి పదంలో కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాల్లో శాంతిభద్రతలు విఘాతం కలగకుండా అరాచక శక్తుల నుండి రాష్ట్ర ప్రజలను కాపాడుతూ 23 లక్షల కోట్లు పెట్టుబడులతో 26 జిల్లాలలో సమాన ప్రాతిపదికన అన్ని ప్రాంతాలకు సమాన అవకాశాలు అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తూ ముందుకు సాగుతున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని దీనికి కర్త కర్మ క్రియ చంద్రబాబు, పవన్ కళ్యాణ్,లోకేష్ వీరందరికీ మార్గదర్శకం ప్రధాని నరేంద్ర మోడీ అని మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు అన్నారు. శనివారం తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జగన్ రెడ్డి కూటమి ప్రభుత్వం వెన్నుపోట్లు పొడిచిందని చెప్పడం చూస్తుంటే గురువింద సమేత గుర్తుకొస్తుందని, వైసిపి గౌరవాధ్యక్షులుగా ఉన్న తన తల్లి విజయమ్మనే తొలగించి వెన్నుపోటు పొడిచాడని, 16 నెలల్లో జైల్లో ఉన్నప్పుడు సొంత చెల్లెలు అయిన షర్మిల తెలంగాణ ఆంధ్రాలో పాదయాత్ర చేసిన చెల్లికి వెన్నుపోటు పొడిచి, పదవులు ఇవ్వకుండా ద్రోహం చేశారని, సొంత చిన్నాన్న వివేకానంద రెడ్డి మంచికి మారుపేరైన వ్యక్తిని గొడ్డలిపోటు పొడిచి, నారాసుర రక్త చరిత్ర అని విస్తృత ప్రచారం చేసి లబ్ధి పొందే ప్రయత్నం చేశారని విమర్శించారు. సరస్వతి పవర్స్ లో వాటాలు ఇవ్వవలసి వస్తుందని తల్లిని చెల్లిని రోడ్డుకి , కోర్టుకి ఇడ్చి రాజశేఖర్ రెడ్డికి ఉన్న మంచి పేరును కూడా బజారుకి ఇచ్చారని, ఇటువంటి వెన్నుపోట్లు పొడిచిన జగన్ రెడ్డికి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు కి 2026 సంవత్సరానికి ఇవ్వడానికి అర్హత కలిగిన వ్యక్తిని నాగ జగదీష్ ఎద్దేవా చేశారు. విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాండ్రేగుల సత్యనారాయణ కోట్ని రామకృష్ణ మల్ల శివన్నారాయణ మల్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శని త్రయోదశి పూజలు



నక్కపల్లి, జూన్ 13, ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక శివాలయం వద్ద శనిత్రయోదశి సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. నవ గ్రహ మండపం వద్ద శనైశ్చరుడికి ఆలయ అర్చకులు వెలవలపల్లి మహేశ్ ఆధ్వర్యంలో తిల. తైలాభిషేకం చేశారు. భక్తుల గోత్రనామాలతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. రేబాక గూడుపమ్మతల్లి ఆలయ ప్రాంగణంలో వున్న శనైశ్చరుడి మందిరం వద్ద తిల, తైలాభిషేకం చేశారు. దశరథ కృత శని స్తోత్రం, శని గ్రహ అష్టోత్తరం, శని బీజ మంత్రం,పిప్పలాద కృత శనిస్తోత్ర పఠనం చేశారు. అనంతరం హారతులిచ్చారు. అనేక మంది భక్తులు శనైశ్చరుడిని దర్శించుకున్నారు.

## ఉపాధి కూలీల శ్రమదానం

నక్కపల్లి, జూన్ 13, ప్రభాతవార్త



మండలంలోని రేబాక గూడుపమ్మ ఆలయ ప్రాంగణం, పరిసరాలను రెండు రోజుల పాటు ఆ గ్రామ ఉపాధి కూలీలు శ్రమదానంతో శుభ్రం చేశారు. సుమారు రెండెకరాల విస్తీర్ణంలో వున్న ఈ ఆలయ పరిసరాలను స్వచ్ఛందంగా, ఉపాధి పనుల అనంతరం శ్రమదానంతో కూలీలు శుభ్రం చేశారు. అనేక వ్యర్థాలను తొలగించారు. శుక్ర, శనివారం రెండు రోజుల పాటు శ్రమదానం చేశారు. దీంతో ఆలయ ప్రాంగణవ ఎంతా కళకళలాడుతూ కన్పిస్తోంది. అమ్మవారి ఆలయానికి ఆది, మంగళ, గురు, శుక్రవారాల్లో అనేక ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. శ్రమదానం చేసిన ఉపాధి కూలీలను గ్రామ పెద్దలు అభినందించారు.

## యోగాంధ్ర-26 కు విశేష స్పందన





నక్కపల్లి, జూన్ 13, ప్రభాతవార్త

ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన యోగాంధ్ర 26కు విశేష స్పందన లభిస్తుంది.ఈనెల 21న యోగాదినోత్సవం సందర్భంగా ఆరోజున నిర్వహించే యోగా విన్యాసాలలో పాల్గొనేందుకు చిన్న పెద్ద వయసు తారతమ్యంలేకుండా అందరూ ఆసక్తి కనబరుస్తున్నారు. గతేడాది ఈ కార్యక్రమం పెద్ద ఎత్తున విజయవంతం కావడంతో అదే ఉత్సాహంతో ఈనెల 21న పాల్గొనేందుకు వీలుగా ఎక్కడికక్కడే యువతరం ఆసక్తి చూపడం విశేషం.యోగా నిరంతరం అభ్యాసంచేయడంవలన ఎన్నో ప్రయోజనాలున్నాయని, కనీసం కొంత సమయం యోగాకు కేటాయిస్తే ఆరోగ్యకరంగా ఉంటామని ఉపాధ్యాయుడు, యోగా మాస్టర్ ట్రైనీ, ఎన్.వి ఎస్.ఆచార్యులు పేర్కొన్నారు. ప్రోటోకాల్ ఆసనాలపై దృష్టిసారించాలని ఆయన అన్నారు.యోగా అభ్యాసంతో పాటు ఆహార నియమాలు పాటిస్తే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందన్నారు

## ట్రిపుల్ ఐటి ప్రవేశాలకు వేళాయే

### ఏడుగురు విద్యార్థులు ఎంపిక: ఎంఈఓ నరేష్



(నక్కపల్లి, ప్రభాతవార్త)

ఆంధ్రప్రదేశ్ రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ పరిధిలో ట్రిపుల్ ఐఐటీ క్యాంపస్ లలో 2026-27 విద్యాసంవత్సర ప్రవేశాలకూ సంబంధించిన ప్రొవిజినల్ మెరిట్ జాబితా శనివారం ప్రకటించిన సందర్భంగా నక్కపల్లి మండలం నుంచి ఏడుగురు విద్యార్థులు ఎంపికయ్యారని ఎంఈఓ నరేష్ తెలిపారు. నక్కపల్లి మండలం నుండి ఏడుగురు విద్యార్థులు ఎంపికయినట్లు స్థానిక మండల విద్యాశాఖాధికారులు కే.నరేష్,ఆర్.నాగన్నదొరలు తెలియజేస్తూ వారిని అభినందించారు.నూజివీడు, ఇడుపులపాయ, శ్రీకాకుళం క్యాంపస్‌లకు ఎంపిక కాబడినట్లు శనివారం విలేఖరులకు వారు తెలిపారు. ఎంపిక కాబడిన విద్యార్థులు ఆరు సంవత్సరాలు కళాశాలలో కోర్సు పూర్తిచేయవలసి ఉంటుందన్నారు. 2026 మార్చిలో పదవతరగతిలో మండలంలో టాప్‌లో ఉన్న విద్యార్థులు ఎంపికయ్యారని, వారిని ప్రోత్సహించిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను వారు అభినందించారు.తమ పిల్లలు ట్రిపుల్ ఐఐటికి ఎంపిక కావడం ఎంతో కాలంగా తాము కలగన్నామని నేటికి అది సాకారమైందని తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు .గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇది ఒక వరం అని వారు పేర్కొన్నారు. ఈ కళాశాలల్లో సీటు పొంది చదువుకున్న విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని,అనడంలో సందేహంలేదని, బహుళ జాతి కంపెనీల్లో ఉద్యోగాలు పొందే అవకాశం ఉందన్నారు.శనివారం విడుదలచేసిన జాబితాలో స్థానిక బాలికల హైస్కూల్ నుండి నలుగురు, వేంపాడు హైస్కూల్ నుండి ఒకరు,గొడిచర్ల హైస్కూల్ నుండి ఇద్దరు నక్కపల్లి కేజీబీవీ పాఠశాల ఎంపికయ్యారని నరేష్ తెలిపారు. వివిధ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు వేమగిరి నూకరాజు,శ్రీలక్ష్మి, సత్యకుమార్, వి.బాలాజీ, పతివాడ విజయ, బషీర్ ఖాన్, సంధ్యారాణి, ఎస్.జయశ్రీ, కేజీబీవీ ప్రిన్సిపాల్ సలీమాలతో పాటు స్థానిక గ్రామపెద్దలు, తల్లిదండ్రులు అభినందించారు.

### కశింకోట హౌసింగ్ కాలనీలో హై ఓల్టేజీ కారణంగా

## పేలిన- నివాస గృహాల్లో టీవీలు, ఫ్యాన్లు ఫ్రిడ్జ్ ఏసీలు



కసింకోట, జూన్ 13, ప్రభాతవార్త

కశింకోట స్థానిక హౌసింగ్ కాలనీలో దళిత వాడలో హై ఓల్టేజీ సమస్య వల్ల గృహ అవసరాల్లో ఉన్న గృహోపకరణాలు టీవీ ఫ్రిడ్జ్ ఏసీలు ఫ్యాన్ లో సెటప్ బాక్స్ లు హై వోల్టేజ్ వల్ల కాలిపోయాయి. కేవలం ఈపీడీసీఎల్ అధికారుల సిబ్బందితో పని చేయించడంలో విఫలమయ్యారని సిబ్బందికి ఫిర్యాదులు చేసిన ఫోన్లు చేసిన ఎత్తకపోవడం సమాధానం చెప్పకపోవడం రాత్రి సమయంలో కరెంటు కోత లో వోల్టేజ్ నిర్లక్ష్య ధోరణి వల్లే ఈ నష్టం జరిగిందని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత కొద్ది రోజులుగా ఓల్టేజీ సమస్య ఉందని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని వాపోతున్నారు. సుమారు 250 గడపలు ఉన్న ఈ కాలనీలో నిరంతరం విద్యుత్ సమస్య ఉందని, విద్యుత్ కోతలతో ఇబ్బందులు పడుతున్నామని ఆవేశం వ్యక్తం చేశారు అధికారులు . తక్షణమే తమ ఇళ్లల్లో కాలిపోయిన గృహోపకరణాలకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. విద్యుత్తుపై నిర్లక్ష్యంగా ఎవరు ఇస్తున్న సిబ్బంది నిర్లక్ష్యాన్ని కారణంగా నష్టపోయిన నష్టపరిచారాన్ని పై అధికారులకు తెలియపరచి నష్టప తెప్పించాలని డిమాండ్ చేస్తున్నారు. అధికారులకు కలెక్టర్ కి గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేస్తామని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఐఐఐటిలో సత్తా చాటిన ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాల విద్యార్థులు

### ఆర్‌జియుకెటీకి ఎంపికైన ఎనిమిది మంది విద్యార్థులు -అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

ఎలమంచిలి, జూన్ 13, ప్రభాతవార్త



ఐఐఐటి సీట్లు అగ్రస్థానంలో జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్లస్ విద్యార్థినిలు. ఆంధ్రప్రదేశ్ ఆర్‌జికెయుటి 2026 ప్రవేశ ఫలితాలు శనివారం విడుదల కాగా పట్టణంలోని జిల్లా పరిషత్ బాలిగొన్నత పాఠశాల ప్లస్ మరొకసారి తన ప్రతిభ చాటుకుంది. ఎనిమిది మంది విద్యార్థులు సీట్లు సాధించి మండలంలోనే కాకుండా జిల్లాలో కూడా ప్రత్యేక గుర్తింపు పొందారు. విడుదలైన సీట్లు ఎంపికలు జాబితాలో ఈ ఘనత సాధించిన ఏకైక పాఠశాలగా నిలిచింది. ఎంపికైన విద్యార్థినులు ఏ ప్రణతి, టీ లావణ్య, పి నేహా, ఎం రిషిత,డి భావన, లహరి,పి చరవి, కె ఎస్ పుష్ప ఎంపికైన విద్యార్థులను ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అభినందించారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక దృష్టి సారించి విద్యావ్యవస్థలో ఎన్నో సంస్కరణలను ప్రవేశపెట్టారని,ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు పాఠశాలలకు దీటుగా తయారు చేయడం ఈ ఘనత నిదర్శనమని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు కృషి ఉపాధ్యాయుల అంకితభావం తల్లిదండ్రుల సహకారం కలిసి విజయానికి బాటలు వేసేయని ప్రభుత్వ పాఠశాలలోనూ నాణ్యమైన విద్య అందించగలమని నిరూపిస్తూ జిల్లాలోనే ఎలమంచిలి బాలికొన్నత పాఠశాల గుర్తింపు పొందడం గర్వించదగ్గ విషయమని ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ ప్రధానోపాధ్యాయులు అభినందించారు.

## హోం మంత్రి అనితపై గుడివాడ అమర్నాథ్ చేసిన వ్యాఖ్యలను ఖండించిన టీడీపీ నేతలు

### గుడ్లు పగలగొట్టి నిరసన తెలిపిన టిడిపి మహిళలు



నక్కపల్లి రూరల్/ అడ్డురోడ్డు,జూన్ 13 ప్రభాతవార్త

రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితపై మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ నక్కపల్లిలోని మంత్రి నివాసం వద్ద పాయకరావుపేట నియోజకవర్గ టీడీపీ నాయకులు, మహిళాలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ కోడిగుడ్లు పగలగొట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఇంటివద్ద శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీడీపీ నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర హోం మంత్రిగా అనిత సమర్థవంతంగా పనిచేస్తున్నారని అన్నారు.



గతంలో ఏ హోం మంత్రి చేయని విధంగా ప్రజలకు సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. పాయకరావుపేట నియోజకవర్గం వైపు అభివృద్ధి విషయంలో ఆంధ్రప్రదేశ్ చూసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో పనిచేసిన మంత్రి మా మంత్రిని, ఈ విషయం పేట నియోజకవర్గం అన్ని వర్గాల ప్రజలు గుర్తించి అభినందించిన సందర్భాలు ఉన్నాయని ,అటువంటి మంత్రిపై అనుచిత వ్యాఖ్యానాలు చేయడం దారుణమని అన్నారు. రాష్ట్ర హోం మంత్రి ప్రస్తుతం ఉపయోగిస్తున్న బుల్లెట్‌ప్రూఫ్ వాహనంపై గుడివాడ అమర్నాథ్ చేస్తున్న వ్యాఖ్యలు అవాస్తవమని, ఆ వాహనం తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే కొనుగోలు చేసినదని తెలిపారు. పాయకరావుపేట నియోజకవర్గ అభివృద్ధికి అనిత కృషి చేస్తున్నారని, పరిశ్రమల ఏర్పాటుతో వేలాది ఉద్యోగ అవకాశాలు రానున్నాయని చెప్పారు. రెండు సంవత్సరాల్లో రూ.1,150 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. అనకాపల్లి జిల్లా టీడీపీ మహిళా నాయకురాలు రమాకుమారి, నియోజకవర్గ మహిళా కన్వీనర్ మునిషా బేగం లు మాట్లాడుతూ మహిళలను కించపరిచే విధంగా మాట్లాడటం తగదన్నారు. మహిళలను గౌరవించడం నేర్చుకోవాలని వైసీపీ నాయకులకు సూచించారు. భవిష్యత్తులో ఇటువంటి వ్యాఖ్యలు పునరావృతమైతే మహిళలు తీవ్రంగా స్పందిస్తారని హెచ్చరించారు. కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెద్దిరెడ్డి చిట్టిబాబు మాట్లాడుతూ హోం మంత్రిపై వ్యక్తిగత ఆరోపణలు చేయడం సరికాదన్నారు. మహిళలను గౌరవించకపోవడం వల్లే వైసీపీ ప్రజాదరణ కోల్పోయిందని విమర్శించారు. పాయకరావుపేట నియోజకవర్గానికి రాష్ట్రస్థాయిలో గుర్తింపు తీసుకొచ్చిన నాయకురాలు అనిత అని కొనియాడారు. టీడీపీ నక్కపల్లి మండల అధ్యక్షుడు గింజల లక్ష్మణరావు మాట్లాడుతూ, నియోజకవర్గంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు విస్తృతంగా జరుగుతున్నాయని తెలిపారు. మహిళల పట్ల గౌరవంతో వ్యవహరించాలని వైసీపీ నాయకులకు సూచించారు. సీఎం చంద్రబాబు దూరదృష్టితో రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. హోం మంత్రి అనితను ఆదర్శంగా తీసుకుని మహిళలు ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని గుడివాడ అమర్నాథ్‌కు హితవు పలికారు. పీఏసీఎస్ చైర్మన్ గుర్రం రామకృష్ణ మాట్లాడుతూ అధికారంలో ఎవరు ఉన్నా భద్రతా నిబంధనల ప్రకారం బుల్లెట్‌ప్రూఫ్ వాహనాలు వినియోగిస్తారని చెప్పారు. హోం మంత్రి అనిత పనితీరును చూసి రాజకీయ ప్రత్యర్థులు ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు కొప్పిశెట్టి బుజ్జి, అయినంపూడి అప్పలరాజు , నల్లల రాజు వెంకటరాజు, నల్లల నరేష్ , గింజల శ్రీనివాసరావు, చిక్కాల శ్రీను, తోలేటి శ్రీను, వాసు, వంకా రమణ,మహిళా నాయకులు నాగలక్ష్మి తదితరులు ఉన్నారు.

## దేవవరపు శ్రీను కుటుంబానికి జోగులు పరామర్శ



(పాయకరావుపేట రూరల్, ప్రభాతవార్త)

మండలం లోని పాల్తేరు గ్రామానికి చెందిన మాజీ పిఏసిఎస్ డైరెక్టర్ దేవవరపు శ్రీను కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పాయకరావుపేట నియోజకవర్గ ఇన్చార్జి కంబాల జోగులు శనివారం పరామర్శించారు. శ్రీను తల్లి అమ్మాజీ ఇటీవల మృతి చెందిన విషయం తెలిసినదే.! ఈ విషయం తెలుసుకున్న కంబాల జోగులు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఆయనతోపాటు పలువురు వైకాపా నాయకులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## సాగులో ఉన్న వారందరికీ..న్యాయం చేయండి : సాగుదారులు వినతి

(నక్కపల్లి, ప్రభాతవార్త)



మండలంలోని గునుపూడి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న సర్వేనెంబర్ 24/10లో ఉన్న రెవెన్యూ కొండ పోరంబో కు భూమి సాగు చేసుకుంటున్నా తాగుదారులందరికీ భూ సేకరణలో న్యాయం చేయాలని కోరుతూ తాసిల్దార్ చిన్ని కృష్ణకి శుక్రవారం సాయంత్రం వినతిపత్రం అందజేశారు. గ్రామానికి చెందిన సాగుదారులు దట్టే లోవకృష్ణ, కట్టు చంటి దేవిడ్, మాసా నానిబాబు, దేగల నాగేశ్వరరావు, గోడుగు యేసుబాబు, బోనగిరి శ్రీనివాసరావు, కురందాసు శివాజీ, బొల్లం నాయుడు, గునుపూడి గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు, గ్రామానికి చెందిన పలువురు కలసి వినతి పత్రం అందజేశారు. ఈ కొండ రెవిన్యూ పోరంబోకు భూమి స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి అవసరమని చెప్పి సర్వే చేయడం జరిగిందని సర్వే చేసిన వివరాలు గ్రామ పంచాయతీ నోటీసు బోర్డులో బహిర్గతం చేయడం జరిగిందని, ప్రకటించిన జాబితాలో కొంతమంది అర్హత కలిగిన వారి పేర్లు లేవని తహశీల్దార్ దృష్టికి తీసుకొచ్చారు. సుమారు వందమంది పేద రైతులు సాగులో ఉన్న ప్పటికీ వారి పేర్లు మాత్రం సర్వేలో జాబితాలో కనిపించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాతలు తండ్రులు దగ్గర్నుంచి ఈ పోరంబోకు భూములో మొక్కలు వేసుకొని పెంచడం జరిగిందని అటువంటి మొక్కల్ని ఫారెస్ట్ అధికారులు తొలగించి భయభ్రాంతు లకు గురిచేసి కేసులు పెట్టడం జరిగిందని తెలిపారు. కొంతమందిపై వారు పెట్టిన కేసులు వల్ల కోర్టులు చుట్టూ తిరుగుతున్నారని తహశీల్దార్ వివరించారు. తక్షణమే పూర్తిస్థాయిలో సర్వే చేసి అర్హత కలిగిన ప్రతి రైతుకు న్యాయం చేయాలని కోరారు. రెవెన్యూ కొండ పోరంబోకు భూమి స్టీల్ ప్లాంట్ నిర్మాణం కోసం అవ సరం లేకపోతే అర్హత ఉన్న ప్రతి రైతుకి డి-ఫారం పట్ట ఇప్పించాలని ఇచ్చిన వినత పత్రంలో తహశీల్దార్‌కి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే సర్వే చేసిన రైతులు తాలూకా భూములు వివరాలు హెచ్చుతగ్గులు ఉన్నాయని, మరోసారి సర్వే చేసి సాగులో ఉన్న ప్రతి సెంటు లెక్కించి పూర్తిస్థాయిలో పరిహారం అందజేయాలని కోరారు. స్పందించిన తహశీల్దార్ జిల్లా అధికారులు దృష్టికి తీసుకెళ్లి చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.




## జిల్లా వ్యాప్తంగా బూత్ స్థాయి కమిటీలతో కాంగ్రెస్ పార్టీ బలోపేతం

### డీసీసీ అధ్యక్షుడు బొడ్డు శ్రీనివాస్




అనకాపల్లి జూన్ 13, ప్రభాతవార్త

స్థానిక నర్సింగరావుపేట,కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు బొడ్డు శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా పరిధిలోని అన్ని నియోజకవర్గాలకు బూత్ లెవల్ ఏజెంట్లు, సమన్వయ కర్తలను ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సూచనల మేరకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాల ప్రకారం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో బూత్ స్థాయి కమిటీలను బలోపేతం చేసి కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత పటిష్టం చేసే దిశగా కృషి చేస్తామని తెలిపారు. రానున్న రోజుల్లో జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో పర్యటించి పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మల్లపురెడ్డి కోటేశ్వరరావు, యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త తనకాల అనంతరావు, చోడవరం నియోజకవర్గ సమన్వయకర్త కామిరెడ్డి పాత్రుడు నాయుడు, మాడుగుల నియోజకవర్గ సమన్వయకర్త పడాల కొండలరావు, నర్సీపట్నం నియోజకవర్గ సమన్వయకర్త కచల్ల చినబాబు, అనకాపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కె.సత్యనారాయణ, తుట్ట రమణ, గుణబాబు, అనకాపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కట్టమూరి నూక అప్పారావు తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతం, సభ్యత్వ నమోదు, బూత్ కమిటీల ఏర్పాటు, భవిష్యత్ కార్యాచరణపై సమావేశంలో విస్తృతంగా చర్చించినట్లు నాయకులు తెలిపారు.

## విద్యార్థులకు యాంటీ డ్రగ్, వాహన వినియోగ భద్రత అవగాహన కార్యక్రమం

చోడవరం, జూన్ 13,ప్రభాతవార్త



చోడవరం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక శ్రీ విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో 100 రోజుల యాంటీ-డ్రగ్, వాహన వినియోగ భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎస్సై బి.జోగారావు మాట్లాడుతూ గంజాయి ఇతర మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, మాదక ద్రవ్యాలకు సంబంధించిన నేరాలపై చట్టపరమైన చర్యలు గురించి అవగాహన కల్పించారు. అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని, వ్యక్తిగత సమాచారం, ఓటిపిలు బ్యాంకు వివరాలను ఇతరులతో పంచుకోకూడదని సూచించారు. అలాగే మహిళలపై జరిగే నేరాలు వాటికి సంబంధించిన చట్టాలు, మహిళల భద్రత కోసం అందుబాటులో ఉన్న చట్టపరమైన రక్షణలు, అత్యవసర సేవల వినియోగంపై విద్యార్థులకు వివరించారు. రోడ్డు భద్రతా నియమాల ప్రాముఖ్యత, హెల్మెట్ సీట్ బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ నియమాలను పాటించాల్సిన అవసరం గురించి అవగాహన కల్పించారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో పోలీసు సహాయం కోసం డయల్ 112 నెంబర్ ను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు చోడవరం పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పలువురు కుటుంబాలకు ఎమ్మెల్యే కొణతాల పరామర్శ



అనకాపల్లి జూన్ 13, ప్రభాతవార్త

అనకాపల్లి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఇటీవల కుటుంబ సభ్యులను కోల్పోయిన కుటుంబాలను మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ శనివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా కసింకోట మండలం గోబ్బూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ ఎంపిటీసీ మల్ల సూర్యారావు అల్లుడు ఇటీవల స్వర్గస్తులైన నేపథ్యంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అలాగే తాళ్లపాలెం గ్రామానికి చెందిన ముత్తా శ్రీకాంత్ మృతి చెందగా వారి కుటుంబాన్ని సందర్శించి సానుభూతి తెలిపారు. ఉగ్గినపాలెం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు కర్ణం గోవింద్ మాతృమూర్తి మరణించిన సందర్భంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్పు అందించారు. అదే గ్రామానికి చెందిన జనసేన నాయకులు పప్పల జానకిరావు ఇటీవల స్వర్గస్తులవడంతో వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కసింకోట టిడిపి నాయకులు కాండ్రేగుల సతీష్ మాతృమూర్తి స్వర్గస్తులైన వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అనకాపల్లి 82వ వార్డు గాంధీనగర్‌కు చెందిన జనసేన వీర మహిళ వూడి కుమారి భర్త మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. అలాగే 83వ వార్డు వేల్పుల వీధికి చెందిన మద్దాల కూర్మారావు సతీవియోగం పొందిన నేపథ్యంలో వారిని పరామర్శించి సానుభూతి తెలిపారు. ఇటీవల స్వర్గస్తులైన మల్ల దేవరాయలు కుటుంబ సభ్యులను కూడా కలిసి వారి పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించిన మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ దుఃఖాన్ని భరించే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు.

## ఉపాధి హామీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: సీఐటీయూ

అచ్చుతాపురం జూన్ 13 ప్రభాతవార్త




ఉపాధి హామీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్క రించాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఎర్రవరం గ్రామంలోని ఉపాధి హామీ పనిస్థలంలో కార్మికులతో సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా కార్యదర్శి ఆర్.రాము మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి తగిన నిధులు కేటాయించకపోవడంతో గ్రామీణ పేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గతంలో అమలులో ఉన్న విధానాల్లో మార్పుల కారణంగా కార్మికులకు పని దొరకడం కష్టమవుతోందని పేర్కొన్నారు. ఫేస్ యాప్ విధానం అమలు వల్ల నెట్‌వర్క్ సమస్యలు తలెత్తి, కార్మికులు గంటల తరబడి పనిస్థలాల్లో వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వేసవి కాలంలో కార్మికులకు సమ్మర్ అలవెన్స్‌తో పాటు మంచినీటి సౌకర్యం, మెడికల్ కిట్లు, టెంట్లు తదితర మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ప్రతి కుటుంబానికి 200 రోజుల ఉపాధి కల్పించి, రోజుకు రూ.600 వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేసి, పని కోరిన ప్రతి కార్మికుడికి ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే కార్మికులకు రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రావాడ రత్నం, గాలి రవణమ్మ, పరవాడ దానమ్మ, ఈశ్వరి, కొండల చిన్నోడు పాల్గొన్నారు.

## ఏపీకి కేంద్రం భారీ గ్రాంట్..

### పంచాయితీలకు పండగే...పండగ ఎమ్మెల్యే కెఎస్‌ఎన్‌ఎస్ రాజు



చోడవరం, జూన్ 13, ప్రభాతవార్త

ఏపీకి కేంద్రం భారీ బడ్జెట్ మంజూరు చేసిందనీ దీంతో గ్రామపంచాయతీలకు మంచి ఊరట లభించినట్టు అయిందని స్థానిక ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు చెప్పారు. శనివారం సాయంత్రం మాట్లాడుతూ ఈ నిధులతో గ్రామాల్లో రోడ్డు సౌకర్యంతో పాటు మౌలిక వసతులు కల్పించుకోవచ్చన్నారు. 16వ ఆర్థిక సంఘం సిఫారసుల మేరకు మొత్తం రూ.16,627 కోట్ల గ్రాంట్ మంజూరు చేయగా, బేసిక్ గ్రాంట్ కింద రూ.13,302 కోట్లు, పెర్‌ఫార్మెన్స్ గ్రాంట్ కింద రూ.3,225 కోట్లు మంజూరు చేసిందన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరం నుంచి ప్రారంభించి రాబోయే ఐదేళ్ల కాలంలో ఈ నిధులు వెచ్చించాల్సి ఉంటాది.ఈ నిధులను గ్రామాల్లో తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణకు ఖర్చు చేయాలి. అలాగే ఈ నిధుల నుంచి రోడ్ల పనులకు కేవలం10 శాతం వరకు మాత్రమే వెచ్చించాల్సి ఉంటుంది. మిగిలిన మొత్తాన్ని గ్రామంలో ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజల అవసరాల కోసం వినియోగించాలనీ కేంద్రం ఆదేశించిందన్నారు.

vsp11:vsp11.qxd 13-06-2026 21:58 Page 1






## గిరిజన విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి



పాడేరు, జూన్13, ప్రభాతవార్త:

వేసవి సెలవులు ముగించుకుని పునఃప్రారంభమ వుతున్న పాఠశాలల్లో గిరిజన విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని గిరిజన విద్యార్థి సంఘం నాయకులు జిల్లా కలెక్టర్, విద్యాధికారులను కోరారు. ఈ సందర్భంగా సంఘం ముఖ్య నాయకులు బూడిదే మాధవరావు మాట్లాడుతూ కొన్ని డిమాండ్లను ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సుదీర్ఘ సెలవుల తర్వాత బడికి వస్తున్న విద్యార్థులకు పాఠశాలల్లో ఘనంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో స్వాగతం పలకాలి. జిల్లాలోని అన్ని ఎలిమెంటరీ (ప్రాథమిక) పాఠశాలలు మొదటిరోజే పూర్తిస్థాయిలో తెరిచేలా విద్యాశాఖ పర్యవేక్షిం చాలి. అలాగే ఉపాధ్యాయులు సమయానికి హాజరయ్యేలా చూడాలన్నారు. అల్లూరి జిల్లాలో గిరిజన విద్యార్థిని, విద్యార్థులు ఎక్కువగా రక్తహీనత బారినపడుతున్నారు. దీనిని నివారించడానికి మధ్యాహ్న భోజనంలో పౌష్టికాహారం, ఐరన్ టాబ్లెట్లు సక్రమంగా అందించాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక వైద్యశిబిరాలు నిర్వహించాలి. ఉత్తీర్ణత శాతం పెంచాలి: ఈ విద్యాసంవత్సరంలో జిల్లాలో విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలి. గిరిజన విద్యార్థుల ఉత్తీర్ణతశాతం పెంచేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక ప్రణాళికలతో బోధన సాగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలు, గిరిజన సంక్షేమ హాస్టళ్లలో తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ వంటి కనీస వసతులను వెంటనే పునరుద్ధరించాలని అయన డిమాండ్ చేసారు. పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు మొదటి రోజే పంపిణీ చేయాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని పేద గిరిజన విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కలెక్టర్ , ఐటీడీఏ పీవో, విద్యాశాఖ అధికారులు ఈ విషయాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని గిరిజన విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేసారు.

## మహిళల్లో వెలుగు నింపిన ప్రభుత్వం మోదీ ప్రభుత్వం

### బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు నిషిత రాజు



పాడేర,జూన్13,ప్రభాతవార్త:

నారీ శక్తి వికాసమే వికసిత భారతానికి పునాది. అందుకే కేంద్ర బడ్జెట్ 2026-27లో మహిళల సాధికారత కోసం రూ.5.01 లక్షల కోట్ల భారీ కేటాయింపులు చేశారు నరేంద్ర మోదీ ప్రభుత్వం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నిధులు కేటాయించారని రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు నిషిత రాజ్అన్నారు, శనివారం ఆమె జీ. మాడుగుల మండలం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అల్లూరి సీతారామ రాజు జిల్లా జి.మాడుగుల మండలం సింగర్భ పంచాయతీ పరిధిలోని మాదిమామిడి గ్రామంలో శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 12 ఏళ్ల సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న "12 ఇయర్స్ ఆఫ్ సేవ" కార్యక్రమాలలో భాగంగా డ్వాక్రా మహిళలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి జిల్లా బీజేపీ అధ్యక్షురాలు మఠం శాంతకుమారి, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు బేతల కేజియా రాణి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిషిత రాజు మాట్లాడుతూ గత 12 సంవత్స రాలుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి, సంక్షేమం మరియు సుశాసనంలో నూతన శకానికి నాంది పలికిందన్నారు. మహిళల సాధికారత, పేదల సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, స్వయం ఉపాధి కల్పన వంటి అనేక రంగాల్లో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలు కోట్లాది మంది జీవితాల్లో మార్పు తీసుకువచ్చాయని పేర్కొన్నారు.అలాగే, ఏ ప్రభుత్వం కేంద్ర బడ్జెట్ 2026-27లో మహిళల సాధికారత కోసం రూ.5.01 లక్షల కోట్ల భారీ కేటాయింపులు చేశాం.ఏ ప్రభుత్వం చేయలేనివిగా భావించిన అనేక సంస్కరణలను మోదీ ప్రభుత్వం అమలు చేసి దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలిచిందని, భవిష్యత్తులో కూడా రాష్ట్ర ప్రగతికి పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.కార్యక్రమంలో మహిళలకు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి, మోదీ ప్రభుత్వ సేవా కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, మహిళా మోర్చా కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి రోహిణి, రాష్ట్ర ఉపాధ్యక్షులు, వర్రే లలిత,జోనల్ మహిళా మోర్చా ఉత్తరాంధ్ర ఇంచార్జి సుబ్బలక్ష్మి ,రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు లకే స్వాతి, రాష్ట్ర మహిళా కార్యదర్శి కుంజం సత్యనారాయణమ్మ,పాడేరు మార్కెట్ కమిటీ చైర్మన్ బచ్చుల మంగతల్లి,బీజేపీ జాతీయ కౌన్సిల సభ్యులు కురుసా ఉమామహేశ్వరావు,ట్రైకార్. డైరెక్టర్ కూడా కృష్ణారావు, బీజేపీ రాష్ట్ర మైనారిటీ మోర్చా రాస పాటి రాజు, స్థానిక బీజేపీ అధ్యక్షులు రిమాలి కళ్యాణం, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు లకే అబ్బాయి దొర,సతీష్, కృష్ణా, సుఖవేణి, పద్మ, స్థానిక డ్వాక్రా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించండి... ప్రాణాలను కాపాడుకోండి

పాడేరు,జూన్13,ప్రభాతవార్త:




అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ బర్దర్ ఆదేశాల మేరకు శనివారం జిల్లా కేంద్రం పాడేరు లో హెల్మెట్ వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద సిఐ దీనబంధు ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రజలకు హెల్మెట్ ప్రాముఖ్యతపై, గంజాయి పై, సైబర్ నేరాల పై, మహిళలు పిల్లలు పై నేరాలు పై సిఐ దీనబంధు అవగాహన కల్పించారు.స్టేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక కేంద్రం వద్దు .. ప్రకృతియే ముద్దు



పాడేరు,జూన్13, ప్రభాతవార్త:

పెదబయలు మండలం కిముడుపల్లి పంచాయతీ పులిగొంది గ్రామా నికి ఆనుకుని ఉన్న ఎంద్రిక పర్వతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయవద్దని మూడు, నాలుగు పంచాయతీ గ్రామ ప్రజల తీర్మానం చేసి ఆ తీర్మానాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ పూజకు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు.పాడేరు ఐటిడిఏ స్పందనలో గ్రామస్తులు వినతి పత్రం అందజేస్తూ ప్రస్తుతం యోగ కార్యక్రమాలు కూడాను ఎంద్రికి పర్వతంలో నిర్వహించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేసి ఉన్నారనీ ఐతే పేర్కొనగా ప్రస్తుతం యోగ కార్యక్రమాలు ఎంద్రిక పర్వతంలో నిర్వహించటం లేదనీ జేసి తెలిపారన్నారు.అయితే టూరిజం అభివృద్ధి కూడాను చేయరాదాన్ని జేసి వివరించేయమన్నారు. ఈ సమస్యపై కలెక్టర్ తో మాట్లాడుతాననీ ప్రస్తుతం అయితే ఏ టూరిజం ప్రాజెక్టులు జరగటం లేదని ఆమె స్పష్టం చేసినట్టు గ్రామస్తులు తెలిపారు.

## విద్యతోనే ఉన్నత భవిష్యత్తు : ఎస్సై సురేష్

డుంబ్రిగూడ, జూన్ 13 ప్రభాతవార్త:



విద్యతోనే ఉన్నత భవిష్యత్తు అని గిరి యువత గంజాయి జోలికి పోవద్దని స్థానిక ఎస్సై ఎల్ సురేష్ కుమార్ సూచించారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు మండలంలోని గసభ పంచాయితీ కేంద్రంతో పాటు గొందిగూడ గ్రామంలో ఆయన శనివారం సందర్శించి ఆ గ్రామంలో ఉన్నటువంటి యువకులు మహిళలు పెద్దలతో సమావేశాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి రవాణకు దూరంగా ఉండాలన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపే వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించడంతో పాటు తప్పకుండా హెల్మెట్లను ధరించాలని చెప్పారు. సమాజంలో మహిళలు భద్రత మన అందరి బాధ్యతాన్ని మహిళల పట్ల గౌరవంగా ఉండాలని మహిళలను బాలికలను వేధించడం వెంబడించడం చట్టరీత్యా నేరమని అటువంటి వ్యక్తుల పైన చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. పాఠశాలలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో బడి ఈడు వయసు కలిగిన పిల్లలందరూ పాఠశాలలకు తప్పనిసరిగా వెళ్లాలని ఎస్సై సూచించారు. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు పెన్నులు, పెన్సిల్ లను పంపించేయడంతోపాటు ఆ గ్రామాల యువతకు వాలీబాల్ కిట్లను అందజేశారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దేవరపల్లిలో పోలీస్ అవగాహన కార్యక్రమం

గూడెం కొత్తవీధి, జూన్ 13 (ప్రభాతవార్త):



గూడెంకొత్తవీధి మండలం దేవరపల్లి గ్రామంలో మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, గంజాయి నిర్మూలన వంటి కీలక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జీకే వీధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులకు పలు ముఖ్యమైన సూచనలు చేశారు.ఈ సందర్భంగా సీఐ సుధాకర్ మాట్లాడుతూ.. మహిళలపై జరుగుతున్న అన్యాయాలు, వేధింపుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వెనుకాడకుండా, వెంటనే పోలీసులను సంప్రదించి ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు.ఇటీవలి కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు చాలా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. గుర్తుతెలియని వ్యక్తులకు తమ బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీలు, వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ పంచుకోవద్దని స్పష్టం చేశారు.గంజాయి వినియోగం వల్ల యువత ఉజ్వల భవిష్యత్తు నాశనమవుతుందని సీఐ ఆవేదన వ్యక్తం చేశారు. మత్తుపదార్థాల వల్ల ఆరోగ్య సమస్యలు రావడమే కాకుండా.. కుటుంబాలు, సమాజంపై తీవ్ర ప్రభావం పడుతుందని వివరించారు. యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనకుండా మంచి మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో జీకే వీధి సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) సురేష్‌తో పాటు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, స్థానిక గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్‌లో 'కొత్తపాలెం' జట్టు ఘన విజయం



గూడెం కొత్తవీధి, జూన్ 13, (ప్రభాతవార్త):

జీకే వీధి మండలం వంచుల పంచాయతీ పరిధిలోని కొత్తపాలెం గ్రామంలో నిర్వహించిన సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 48 జట్లు ఉత్సాహంగా పాల్గొన్నాయి. హోరాహోరీగా సాగిన ఫైనల్ పోరులో కొత్తపాలెం జట్టు ప్రథమ విజేతగా నిలవగా, అన్నవరం జట్టు రన్నరప్‌గా నిలిచింది.విజేతగా నిలిచిన కొత్తపాలెం జట్టుకు మాజీ జీసీసీ చైర్మన్ మరియు రాష్ట్ర కార్యదర్శి చేతుల మీదుగా రూ.20,000 నగదు బహుమతితో పాటు, విజేత ట్రోఫీని అందజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపి మండల పార్టీ అధ్యక్షులు పొత్తూరు కొండలరావు, పీఏసీఎస్ చైర్మన్ మొట్టడం నూకరాజు, తెలుగు యువత అధ్యక్షులు ముర్ల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## గిరిజన బిడ్డల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న గురుకులాలు

### విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం.. గిరిజన గురుకులాల ప్రత్యేకత

### ఐఐటీ-నీట్ లక్ష్యాలతో గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య

గూడెంకొత్త వీధి, జూన్ 13 (ప్రభాతవార్త):



గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య, సమగ్ర వ్యక్తిత్వ వికాసం, అత్యున్నత పోటీ పరీక్షలకు శిక్షణ అందిస్తూ ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల విద్యాలయాల సంస్థ రాష్ట్రంలో ఆదర్శవంతమైన విద్యాసంస్థగా గుర్తింపు పొందుతోందని అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండల కేంద్రంలో గల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపల్ ఎం.వి. రమణ రావు పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 199 విద్యాసంస్థలను నిర్వహిస్తున్న ఈ సంస్థ వేలాది మంది గిరిజన విద్యార్థులకు విద్యా అవకాశాలు కల్పిస్తోంది. ప్రస్తుతం సంస్థ ఆధ్వర్యంలో 98 విద్యాసంస్థలు, బాలికల కోసం 73 విద్యాసంస్థలు, కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న 28 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు కొనసాగుతున్నాయి. ఈ విద్యాసంస్థల్లో 1వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు మొత్తం 53,127 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.విద్యతో పాటు విద్యార్థులకు ఐఐటీ, నీట్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ అందించడంతో పాటు ఆన్‌లైన్ తరగతులు నిర్వహిస్తున్నారు. ఇంటర్మీడియట్ అనంతరం బాలికల కోసం ప్రత్యేక వృత్తి విద్య (వొకేషనల్) కోర్సులను కూడా ప్రవేశపెట్టారు.2025-26 విద్యా సంవత్సరంలో సంస్థ విద్యార్థులు ఎస్ఎస్‌సీ ఫలితాల్లో 79.68 శాతం ఉత్తీర్ణత సాధించి 591 మంది 10/10 జీపీఏలు సాధించారు. 11 పాఠశాలలు వంద శాతం ఉత్తీర్ణత నమోదు చేయగా, ఇంటర్మీడియట్‌లో 93 శాతం, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 81 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఐఐటీ-జేఈఈ ఫలితాల్లో కూడా గిరిజన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. 2025-26 విద్యా సంవత్సరంలో 146 మంది విద్యార్థులు జేఈఈ మెయిన్స్‌లో అర్హత సాధించగా, 30 మంది జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు ఎంపికయ్యారు.రాష్ట్రస్థాయి పోటీల్లో 26 మంది విద్యార్థులు పతకాలు సాధించగా, జాతీయస్థాయి పోటీల్లో 5 మంది విద్యార్థులు రాణించి సంస్థకు కీర్తి తీసుకొచ్చారు. విద్యార్థుల చదువుపై ప్రత్యేక దృష్టి సారిస్తూ రోజువారీ అధ్యయన సమయాలను అమలు చేస్తున్న సంస్థ, వారి ఆరోగ్య సంరక్షణకూ ప్రాధాన్యత ఇస్తోంది. విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రి, పరిశుభ్రతకు సంబంధించిన వస్తువులు, ఆరోగ్య సంరక్షణ కిట్లను ఉచితంగా అందజేస్తోంది. అదేవిధంగా పాఠశాలల్లో ఏఎన్ఎంలు, హౌస్ మాస్టర్లు, వార్డెన్ల సేవలను అందుబాటులో ఉంచి విద్యార్థుల సంక్షేమానికి కృషి చేస్తోంది.గిరిజన ప్రాంతాల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఉన్నత లక్ష్యాల సాధనకు మార్గనిర్దేశం చేస్తూ, వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్న ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల విద్యాలయాల సంస్థ రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటుందని ప్రిన్సిపల్ ఎం.వి.రమణరావు తెలిపారు.

## నెల రోజులుగా వైద్యసేవలందక తీవ్ర ఇబ్బందులు

గూడెం కొత్తవీధి, జూన్ 13 (ప్రభాతవార్త):




జీకే వీధి మండలం అమ్మావారి దారకొండ, గాలికొండ పంచాయతీలకు సంబంధించిన ప్రభుత్వ ఆసుపత్రి సప్పర్ల గ్రామంలో ఉంది. అయితే గత నెల రోజులుగా ఈ ఆసుపత్రిలో వైద్య సేవలు అందుబాటులో లేకపోవడంతో రెండు పంచాయతీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో, శనివారం నాడు రెండు పంచాయతీల ప్రజలు సప్పర్ల ఆసుపత్రి ఎదుట ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తమ ఆసుపత్రికి ప్రత్యేకంగా ఒక అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం అంబులెన్స్ అందుబాటులో లేకపోవడంతో, రోగులను చింతపల్లి ఆసుపత్రికి బస్సుల్లో తీసుకువెళ్లాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.తమకు అత్యవసరంగా అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని గాలికొండ సర్పంచ్ కాకూరి బుజ్జిబాబుతో పాటు ధారకొండ, గాలికొండ పంచాయతీల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని డిమాండ్ చేశారు.

## పిడుగుపాటుకు మూగజీవాలు మృత్యువాత.. కన్నీరుతో రైతు



పాడేరు,జూన్13,ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు జిల్లా ఐనాడా పంచాయతీ, తోలుగురు గ్రామానికి చెందిన కొర్ర నాగేశ్వరరావు అనే రైతుపై పిడుగు రూపంలో తీరని విపత్తు వచ్చి పడింది. తన జీవనాధారమైన, మూగజీవాలను కోల్పోయి ఆ రైతు ప్రస్తుతం లబోదిబోమంటున్నాడు. శనివారం తన పశువులను మేత కోసం గ్రామ సమీపంలోని కొండ ప్రాంతానికి రైతు తీసుకెళ్లారు. ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై, ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం మొదలైంది. ఆ సమయంలో సంభవించిన పిడుగుపాటుకు రైతు నాగేశ్వరరావుకు చెందిన మూడు పశువులు అక్కడికక్కడే మృత్యువాత పడ్డాయి.తమ కడుపులో బిడ్డల వలె పెంచుకున్న మూగజీవాలు కళ్లముందే మృత్యువాత పడటంతో యజమాని కొర్ర నాగేశ్వరరావు గుండె పగిలేలా రోదిస్తున్నాడు. "నాకు ఉన్న కొద్దిపాటి ఆస్తి ఈ పశువులే, ఇప్పుడు వీటిని కోల్పోతే నా కుటుంబం రోడ్డున పడాల్సిందే" అని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ప్రకృతి వైపరీత్యంతో నష్టపోయిన ఈ చిన్న రైతును ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని గ్రామస్తులు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. పశువుల మరణంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రైతు ను గుర్తించి, తక్షణమే ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి మానవత్వం చాటుకోవాలని వారు కోరారు. నిత్యం అన్నదాతల పక్షాన ఉంటామని గొప్పలు చెప్పుకునే అధికార యంత్రాంగం, ఇప్పుడు ఇలాంటి విపత్తులో ఉన్న రైతును ఏ విధంగా ఆదుకుంటుందో వేచి చూడాలి.



## టిడిపిలోకి చేరిన వైసిపి మాజీ సర్పంచులు

### ఏజెన్సీలో వైసిపి పతనం తప్పదన్న దొన్నుదొర

హుకుంపేట,జూన్13,ప్రభాత వార్త:



హుకుంపేట మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఊహించని షాక్ తగిలింది. నియోజక వర్గంలో వైసిపి క్రమంగా బలహీనపడుతోందనే సంకేతాల మధ్య శనివారం మండల పరిధిలోని గడ్డికించుమండ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో వైసిపికి చెందిన పలువురు కీలక నాయకులు, మాజీ సర్పంచులు తమ అనుచరులతో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరారు. టిడిపి విజయనగరం జోనల్ చైర్మన్, అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి దొన్నుదొర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గడ్డికించుమండ మాజీ సర్పంచ్ వార్తన ఈశ్వరమ్మ, బారమశి మాజీ సర్పంచ్ లకే రూపాదేవి, మాజీ సూపర్ సర్పంచ్ బెటికేరి మత్స్యరాజుతో పాటు పలువురు నాయకులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా దొన్నుదొర వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా టిడిపిలో చేరిన మాజీ సర్పంచులు మాట్లాడుతూ, గత వైసిపి ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యారని ఆరోపించారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకంతో సర్పంచులుగా ఎన్నికైనా, అభివృద్ధి పనులు చేపట్టేందుకు అవసరమైన నిధులు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని తెలిపారు. పంచాయతీల అభివృద్ధి కోసం అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచులుగా బాధ్యతలు నిర్వహించినప్పటికీ ప్రజలకు సమాధానం చెప్పుకోలేని పరిస్థితి నెలకొన్నదని పేర్కొన్నారు. ప్రస్తుతం టిడిపి ప్రభుత్వం ఏర్పడిన తరువాత గ్రామాభివృద్ధి పనులకు అవకాశాలు ఏర్పడుతున్నాయని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే గిరిజన ప్రాంతాల అభివృద్ధి సాధ్యమనే నమ్మకంతో దొన్నుదొర నాయకత్వంలో టిడిపిలో చేరినట్లు వెల్లడించారు. అనంతరం అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి దొన్నుదొర మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంతంలో వైసిపి పతనం ప్రారంభమైందని అన్నారు. ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున టిడిపిలో చేరడం ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో స్థానిక సంస్థల ప్రతినిధులను వైసిపి నాయకత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. గిరిజన ప్రాంతాల అభ్యున్నతికి, స్థానిక సంస్థల బలోపేతానికి టిడిపి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. పార్టీని విశ్వసించి చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత గుర్తింపు, ప్రాధాన్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, తెలుగు యువత, తెలుగు మహిళా విభాగాల నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ చేరికలతో హుకుంపేట మండలంలో టిడిపి మరింత బలోపేతమైందని, రానున్న రోజుల్లో ఏజెన్సీ ప్రాంతంలో పార్టీ మరింత శక్తివంతంగా ఎదుగుతుందని నాయకులు ధీమా వ్యక్తం చేశారు.

## మత్స్యకారులకు ఉచితంగా 415 టెడ్ వలల పంపిణీ



విశాఖపట్నం, జూన్ 13, ప్రభాతవార్త :

ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పీఎంఎంఎస్‌వై) పథకం కింద మత్స్యకారుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న టీఈడీ (టర్టిల్ ఎక్స్‌క్లూడర్ డివైస్) వలలను దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ శనివారం శివాజీపాలెం క్యాంపు కార్యాలయంలో మెకనైజ్డ్ బోటు యజమానులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సముద్ర జీవవైవిధ్య పరిరక్షణతో పాటు మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపర్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన ద్వారా పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ఈ పథకం కింద ఒక్కో టెడ్ యూనిట్ విలువ సుమారు రూ.27 వేలుగా ఉండగా, మొత్తం 415 యూనిట్లను ఉచితంగా మెకనైజ్డ్ బోటు యజమానులకు అందజేసినట్లు తెలిపారు.సముద్రంలో చేపల వేట సమయంలో తాబేళ్లు వంటి సముద్ర జీవులు వలల్లో చిక్కుకోకుండా బయటపడేందుకు ఈ టీఈడీ పరికరాలు ఉపయోగపడతాయని, తద్వారా సముద్ర పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటునందిస్తాయని పేర్కొన్నారు. మత్స్యకారులు ఈ పరికరాలను సమర్థవంతంగా వినియోగించి సముద్ర జీవవైవిధ్య సంరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో మత్స్యశాఖ సంయుక్త సంచాలకులు లక్ష్మణరావు, మెకనైజ్డ్ బోటు ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మణరావు, మత్స్యశాఖ అభివృద్ధి అధికారి ఆశాజ్యోతి, కూటమి నాయకులు రవి, చిన్న, బాలాజీ, సురపతి చిన్న, మత్స్యకారులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## జనసేనలోకి యువత భారీగా చేరిక

### -పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ పిలుపు



విశాఖపట్నం, జూన్ 13:

స్థానిక 41వ వార్డు పరిధిలోని జ్ఞానాపురంలో స్థానిక జనసేన పార్టీ అధ్యక్షులు ఆంథోని శేఖర్ ఆధ్వర్యంలో శనివారం పలువురు యువకులు, స్థానిక నాయకులు జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే, జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ, జనసేన పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ చేస్తున్న కృషిని విశ్వసించి పెద్ద ఎత్తున ప్రజలు పార్టీలో చేరడం సంతోషకరమని అన్నారు. ప్రజాసేవే ప్రధాన లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని, పార్టీ మరింత బలోపేతం అయ్యేలా కృషి చేయాలని సూచించారు.అనంతరం స్థానిక జనసేన పార్టీ అధ్యక్షుడు ఆంథోని శేఖర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## తిరుపతిలో జరిగింది వెన్నుపోటు సభే

### శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ

విశాఖపట్నం, జూన్ 13 ప్రభాతవార్త



తిరుపతిలో వెన్నుపోటు పార్టీ పెట్టిన వెన్నుపోటు సభ అట్టర్ ఫ్లాప్ అయిందని, ఇందులో ఓవైపు సూపర్ సిక్స్ సూపర్ హిట్ అంటూనే, మరోవైపు మహిళలకు ఆడబిడ్డ నిధి ఎగ్గొడుతున్నట్లు బహిరంగంగానే చెప్పుకోవడం దారుణమని శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. శనివారం బీచ్ రోడ్ లో గల ఆయన క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండేళ్ల వెన్నుపోటు పాలనపై ప్రజలు తీవ్ర అసంతృప్తిగా ఉన్నారనడానికి వైఎస్సార్సీపీ నిర్వహించిన నిరసనలకు వచ్చిన మద్దతే నిదర్శనమని ఆయన తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను జగన్మోహన్ రెడ్డి హయాంలో ఆపితే, ఇందుకు విరుద్ధంగా అబద్ధాలు చెప్పుకుంటున్నారని బొత్స సత్యనారాయణ ఆక్షేపించారు. స్టీల్ ప్లాంట్ లో రెండేళ్లుగా జరిగిన ప్రమాదాలపై సీఎండీని కలుస్తామని తెలిపారు. వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం మేరకు రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులతో పాటు స్వచ్ఛందంగా ప్రజలు కూడా ముందుకొచ్చి వెన్నుపోటు ప్రభుత్వం రెండేళ్ల పాలనకు వ్యతిరేకంగా భారీ ఎత్తున నిరసనలు తెలపడం అభినందనీయం అన్నారు. పులిని చూసి నక్క వాతలు పెట్టుకున్నట్లుగా రెండేళ్లలో ఏదో ఉద్ధరించామని చెప్పుకుంటూ వెన్నుపోటు పార్టీ తిరుపతిలో బహిరంగసభ పెట్టింది. సూపర్ సిక్స్- సూపర్ హిట్ అంటున్నారు వాటి అర్థమేంట అని అర్థం కాలేదు అన్నారు. ఇచ్చిన వాగ్దానాలన్నీ నెరవేర్చారా ? కొన్ని నెరవేర్చాం, మిగిలినవి వచ్చే మూడేళ్లలో నెరవేరుస్తాం అంటే ఫర్వాలేదు. కానీ అన్నీ పూర్తి చేసేశామంటున్నారు. ఆడబిడ్డ నిధి ఇచ్చారా, నిరుద్యోగ భృతి ఇచ్చారా అని అడుగుతున్నాం. కాబట్టి తిరుపతిలో వెన్నుపోటు పార్టీ పెట్టింది వెన్నుపోటు సభే అని ఆయన అభిప్రాయపడ్డారు. మహిళలకు వెన్నుపోటు పొడుస్తున్నట్లు ఈ సభలోనే కూటమి నాయకులు చెప్పేశారు అని చెప్పారు. రెండేళ్ల పాలనలో ప్రభుత్వం అన్ని రంగాల్ని ఇబ్బంది పెట్టింది. అందుకే నిన్న తిరుపతి సభలో సౌండ్ మాత్రమే వినిపించింది, రీసౌండ్ మాత్రం రాలేదు అని ఎద్దేవా చేశారు. ఎక్కడో యుద్ధం వచ్చింది కాబట్టి ధరలు పెరిగాయని అనుకుందామన్నా అలాంటి పరిస్థితి లేదు. దిగుమతి చేసుకునే వస్తువులతో పాటు పండించిన వస్తువులకూ ధరలు పెరిగిపోయాయి అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షుడు కేకే రాజు, విశాఖ తూర్పు నియోజకవర్గం మొల్లి అప్పారావు పాల్గొన్నారు.

14skl13:14skl13.qxd 13-06-2026 22:50 Page 1



## 15న సీతంపేట అడ్వెంచర్ పార్క్‌లో యోగాంధ్ర

సీతంపేట, జూన్ 13 ప్రభాతవార్త :

ఎన్.టి.ఆర్ అడ్వెంచర్ పార్క్‌లో ఈ నెల 15న యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అదే రోజు ఐ టి డి ఏ ఎస్ ఆర్ శంకరన్ సమావేశం మందిరంలో జిల్లాస్థాయి 'పీజీఆరఎస' నిర్వహణ జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి పవార్ స్వప్నిల్ జగన్నాథ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో ఉదయం ఆరు గంటలకు నిర్వహించడం జరుగుతుందన్నారు. పీజీఆరఎస్ ఈ కార్యక్రమానికి ఐటిడిఏ పరిధిలోని అన్ని శాఖల అధికారులు, హాజరు కావాలన్నారు.

## సకాలంలో నేత్ర పరీక్షలు చేసుకోవాలి




రాజాం, జూన్ 13, ప్రభాతవార్త:

సకాలంలో నేత్ర పరీక్షలు చేసుకోవాలని, కంటి ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్. కిరణ్‌కుమార్, డాక్టర్ ఎన్.సురేష్ అన్నారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ, విజయనగరం సౌజన్యంతో పుష్పగిరి కంటి ఆసుపత్రి, విజయనగరం సహకారంతో నిర్వహించిన నేత్ర వైద్య శిబిరంలో వైద్యాధికారులు మాట్లాడుతూ, 40 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా బీపీ, షుగర్ పరీక్షలు చేసుకోవడం ద్వారా షుగర్ వ్యాధుల వలన కలిగే అంధత్వం నుండి కాపాడుకోగలమని, వైద్యుల సూచనలు మేరకు మందులు తీసుకోవాలని అన్నారు. ఈ శిబిరంలో ఎస్.వసంతరావు ఆప్తాల్మిక్ ఆఫీసర్, ఏపీ స్టేట్ అల్లైడ్ హెల్త్ కేర్ ప్రొఫెషనల్ కౌన్సిల్ మెంబర్ వృద్ధులకు 51 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 21 మందికి నేత్ర శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించారు. వీరికి పుష్పగిరి కంటి ఆసుపత్రి, విజయనగరంనకు మంగళవారం తరలించడం జరుగుతుందని వైద్యాధికారులు తెలిపారు. సిబ్బంది, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశావర్కర్లు,తదితరులు పాల్గొని సేవలు అందించారు.

## ట్రిపుల్ ఐటీకి ముగ్గురు విద్యార్థినుల ఎంపిక



సంతబొమ్మాళి, జూన్ 13 ప్రభాతవార్త:

సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురం జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థినిలు త్రిబుల్ ఐటీకి ఎంపికయ్యారు. ఈ ఏడాది టెన్త్‌లో పాఠశాలకు టాపర్‌గా నిలిచిన మద్దెల రమ్య (581), దాసరి లహరి( 579) చక్క శరణ్య (577)లు త్రిబుల్ ఐటీలో సీట్లు సంపాదించారు. ఇందులో రమ్య, లహరిలు ఆర్ కె వ్యాలీ (ఇడుపులపాయ)లో త్రిబుల్ ఐటీకి ఎంపిక కాగా, చక్క శరణ్య శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌కి ఎంపికైందని హెచఎం పిట్ట గంగన్న తెలిపారు. తమ పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థినిలు ట్రిపుల్ ఐటీలో సీట్లు సంపాదించడంతో వీరిని హెచఎంతో పాటు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా హెచఎం గంగన్న మాట్లాడుతూ మన పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థినిలు త్రిబుల్ ఐటీలో సీట్లు పొందడం గొప్ప విషయం అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భాస్కరరావు, తిరుపతిరావు, జె.శ్రీనివాసరావు, సూర్యప్రకాష్, నాగేశ్వరరావు, బి.శ్రీనివాసరావు, అన్నాజీ, శారదాంబ, లక్ష్మీనారాయణ, మురళీధర రాజు, రాము, శ్రీధర్, విజయలక్ష్మి, లక్ష్మున్నాయుడు, కొర్లాపు శ్రీనివాసరావు, లక్ష్మణమూర్తి, నారాయణరావు డి.శ్రీనివాసరావు, దయాసాగర్, శ్రీధర్, మార్కండేయులు సీఆర్పీ గిరి, పాఠశాల కమిటీ సభ్యులు ఎంపికైన విద్యార్థినిలను, తల్లిదండ్రులను అభినందించారు.

## రెండేళ్ల రాష్ట్రాభివృద్ధి కనిపించడం లేదా?

ఇచ్ఛాపురం, జూన్ 13, ప్రభాతవార్త:



ఆంధ్ర రాష్ట్రాన్ని గడిచిన ఐదేళ్ల పాలనలో అధ:పాతాళానికి తొక్కేసిన వైసీపీ పార్టీ నాయకులకి కూటమి పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లలో ఎంతో అభివృద్ధి చేసి చూపించిందో మీకు కనిపించటం లేదా కూటమి పార్టీ చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని మరోసారి విమర్శిస్తే విమర్శలకు ప్రతివిమర్శలు చేయాల్సి వస్తుందని రాష్ట్ర రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ కొండ శంకర్ రెడ్డి, సీపాన వెంకటరమణ, మండల పార్టీ అధ్యక్షులు లోపింటి పద్మనాభం వైసీపీ నాయకులను హెచ్చరించారు. శనివారం పిఏసిఎస్ కార్యాలయలో విలేఖర్లసమావేశంలో మాట్లాడుతూ ఇచ్ఛాపురం నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా తీసుకెల్తున్న ప్రభుత్వ విప్ నియోజకవర్గ ఎమ్మెల్యే బెందాళం అశోక్ పై వైసీపీ నాయకులు మరోసారి విమర్శలు చేస్తే ఖబడ్దార్ అని హెచ్చరించారు. పీఏసీఎస్ అధ్యక్షులు పెదిని బాబ్జి, మేరుగు సూర్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ మణిచంద్రప్రకాష్, డీఆర్‌యూసీసీ మెంబర్ శ్రీనివాస రౌలో, సహదేవ్ రెడ్డి, డి కామేష్, పుల్లట రాజు, తదితరులు పాల్గొన్నారు.

## భూ ఆక్రమణ ఆరోపణలు రాజకీయ కుట్రలో భాగమే

### వైసీపీ నేత తమ్మినేని చిరంజీవి నాగ్



ఆముదాలవలస, జూన్ 13, ప్రభాతవార్త:

శ్రీకాకుళం జిల్లా రాజకీయ చరిత్రలో మాజీ శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం రాజకీయ జీవితం ఒక తెరిచిన పుస్తకమని, ఆయనపై చేస్తున్న భూ ఆక్రమణ ఆరోపణలు పూర్తిగా రాజకీయ కుట్రలో భాగమేనని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర నాయకులు తమ్మినేని చిరంజీవి నాగ్ పేర్కొన్నారు. శనివారం ఆముదాలవలసలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీకాకుళం-పాలకొండ ప్రధాన రహదారిపై ఆముదాలవలస పట్టణ నడిబొడ్డున తమ కుటుంబం సుమారు 25 సంవత్సరాల క్రితమే స్థిర నివాసాన్ని నిర్మించుకుందని తెలిపారు. అనంతరం అదే ప్రాంతంలో సుమారు 15 సంవత్సరాల క్రితం విద్యాసంస్థను స్థాపించినట్లు వివరించారు.

## 16 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

పలాస, జూన్ 13, ప్రభాతవార్త :



స్థానిక పలాస ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మొత్తం 16 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. వివిధ అనారోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న బాధిత కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన మొత్తం రూ. 6,33,995ల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు అవసరమైన సమయంలో ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నియోజకవర్గ ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు, పలువురు పాల్గొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందడంతో లబ్ధిదారులు ప్రభుత్వానికి, ఎమ్మెల్యే గౌతు శిరీషకు కృతజ్ఞతలు తెలిపారు.




## ట్రిపుల్ ఐటీలో జలుమూరు ప్రభంజనం



జలుమూరు, జూన్ 13 ప్రభాతవార్త:

త్రిబుల్ ఐటీలో జలుమూరు మండలం విద్యార్థులు 30 సీట్లుతో అద్భుత ప్రతిభను కనబరిచినట్లు మండల విద్యాశాఖ అధికారులు బమ్మిడి మాధవరావు, ఎం వి ఆర్ ఎస్ ప్రసాదరావు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం త్రిబుల్ ఐటీ ప్రవేశాలలో మొదటి జాబితాలో ఏపీ మోడల్ స్కూల్, కరవంజికు 17 సీట్లు కైవాసం చేసుకున్నట్లు ప్రిన్సిపాల్ రఘుపాత్రుని శివకుమార్ తెలియజేశారు. అదే విధంగా జడ్పీహెచఎస్, యలమంచిలికి చెందిన విద్యార్థులు సింతు యశ్వంత్, జె.రేణుక, సిహెచ్ వేదప్రియ, బి.స్నేహలత, స్పోర్ట్స్ కోట ద్వారా మరొక విద్యార్థికి కౌన్సిలింగ్ పూర్తయినట్లు ప్రధానోపాధ్యాయులు రఘు మాస్టారు పేర్కొన్నారు. జడ్పీహెచఎస్, చల్లవానిపేట విద్యార్థులు కే హేమలత, పల్లి తారవాణి, జడ్.పి.హెచ్.ఎస్ అల్లాడకు చెందిన లోపింటి అక్షయ, జడ్.పి.హెచ్.ఎస్ రామ కృష్ణాపురం విద్యార్థిని వేగాన శ్రీవల్లిక, జడ్పీహెచఎస్, పెద్దదూగం విద్యార్థిని వై.ఉషారాణి విద్యార్థులు త్రిబుల్ ఐటీ సీట్లను కైవసం చేసుకున్నందుకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పి.రామకృష్ణారావు, శంకర్రావు, నిర్మలాదేవి, ఈశ్వరరావు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.



## ఓటు హక్కుపై 'తెలుగు తమ్ముళ్లకు' ప్రత్యేక శిక్షణ

కొత్తూరు, జూన్ 13 (ప్రభాతవార్త)



ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన ఓటు హక్కును కాపాడుకోవా ల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని లోతుగెడ్డ తులసీ వరప్రసాద రావు పిలుపునిచ్చారు. కొత్తూరు మండల కేంద్రంలో ఆయన ఆధ్వర్యంలో ఎన్నికల సంఘం చేపట్టిన ఎసఐఆర్ కార్యక్రమంపై మండల స్థాయి ప్రత్యేక శిక్షణ తరగతులు అత్యంత కీలకంగా జరిగాయి. ఈ శిక్షణ శిబిరానికి నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి ఎమ్మెల్యే పీఏ సోమేశ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. మండల పరిధిలోని సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ విభాగాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీకి నలుగురు విద్యార్థుల ఎంపిక

ఇచ్ఛాపురం, జూన్ 13, ప్రభాతవార్త:



ఈదుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు దాట్ల లోకేష్, దువ్వు చిన్నిలు ఒంగోలు ట్రిపుల్ ఐ టి కి ఎంపికయ్యారు. హెచఎం బి.తమ్మయ్య, ఉపాధ్యాయులు అభినందించారు. కొళిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు మిక్కీ బెహరా, అరకభద్ర, మరియు సోనాలి ప్రోధన్, బొడోబడో లు ట్రిపుల్ ఐటి శ్రీకాకుళంలో సీట్లను సాధించారు. వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల కుమారి మరియు ఉపాధ్యాయులు నరేంద్ర నాథ్ పట్నాయక్, రామ్మోహన్, నీలిప్, మిన్ను, భాస్కర్, ధర్మరాజు, ఉప్పాడ పాపారావు, కోటేశ్వరరావు, అమిత, స్వప్న, రేణుక, రాజ్యలక్ష్మి, ఫర్హానా, భవాని, జ్యోతి, చంద్రవదన, గొలివి పాపారావు, శ్రీనివాస్ పూండి, భవాని, వాణి, దేవకీతో పాటు చైర్మన్ శ్రీకాంత్ మహంతి, ప్రకాశ్ మండల్, తెలుగుదేశం మండల అధ్యక్షులు పద్మనాభం, వలపల రమణ, గిన్నె బాలరాజు, సర్పంచ్ సంతోష్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## అర్హత ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తా!

### -ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన




ఆమదాలవలస, జూన్ 13 (ప్రభాతవార్త):

ప్రజాదర్బార్‌తో ప్రజా సమస్యలను పరిష్కరించుకోవచ్చునని, సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతివారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. టిడిపి కార్యాలయంలో శనివారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ప్రజలు అందజేసిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే అధికారులకు పరిష్కరించాలని ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ప్రజా సమస్యలు తీర్చేందుకు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఏ సమస్య వచ్చినా నేరుగా వచ్చి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునని అన్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలో త్రాగునీరు, పారిశుధ్య, రోడ్లు, విద్యుత్, పింఛన్లు, గృహ నిర్మాణం వంటి సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. సీపాన శ్రీరంగ నాయకులు, హనుమంతు నాగభూషణరావు, తమ్మినేని శ్రీనివాసరావు, పివికే రాజు, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## సార్ పై అనుమానాలు... 'వజ్జ'కు వినతి పత్రం

### మా అపోహలు తొలగించండి.. మిమ్మల్నే నమ్ముకుని మేము ఉన్నాం..! స్థానిక ముస్లింల ఆవేదన



పలాస, జూన్ 13, ప్రభాతవార్త:

సార్ పై సరైన సమాచారం, అవగాహన మాకు బిఎలఓలు ఇవ్వడం లేదు. మీరే మాకు న్యాయం చేయాలంటూ పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం పరిధికి చెందిన ముస్లిం సోదరులు శనివారం ఏపీటీపీసీ చైర్మన్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వజ్జ బాబురావును కలిసి తమ ఆందోళనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు సార్ ప్రక్రియకు సంబంధించి ప్రజల్లో నెలకొన్న సందేహాలు, అపోహలు మరియు అవగాహన లోపాల గురించి వివరించి, అధికారుల ద్వారా సరైన సమాచారం అందడం లేదని తెలిపారు. దీంతో తాము అయోమయానికి గురవుతున్నామని, తమ సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు. వారి వినతిపై స్పందించిన వజ్జ బాబురావు ప్రజల ఆందోళనలను గౌరవిస్తున్నామని, ఈ విషయాన్ని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష దృష్టికి తీసుకువెళ్లి, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యకు పరిష్కారం చూపేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## కామ్రేడ్ మార్పు బాలకృష్ణమ్మ ఉద్యమాల ధృవతార

కవిటి, జూన్ 13, ప్రభాతవార్త:



ఉపాధ్యాయ ఉద్యోగ లోకానికి పోరాట బాట నేర్పిన మార్పు బాలకృష్ణమ్మ సేవలు చిరస్మరణీయమని, ఉద్యమాలకు ధృవతారగా నిలిచారని ఏ పి టి ఎఫ్ 1938 జిల్లా ఉపాధ్యక్షులు బల్ల ధర్మారావు అన్నారు. మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల కవిటి ప్రాంగణంలో ఉద్యమ నేత కామ్రేడ్ మార్పు బాలకృష్ణమ్మ 96వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మార్పు ఉపాధ్యాయ లోకానికి చేసిన సేవలు ఉపాధ్యాయులు గుర్తు చేసుకున్నారు. తన జీవితకాలం ఉపాధ్యాయ సంక్షేమం కోసం, రైతాంగ పోరాటం కోసం కేటాయించిన మహనీయుడు మన ఉద్దానం నివాసి కావడం మన అదృష్టమని వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో ఏపీటిఎఫ్ 1938 మండల అధ్యక్షులు శ్రీరామమూర్తి బిసాయి, కార్యదర్శి కృష్ణమూర్తి, సీనియర్ ఉపాధ్యాయలు పొల్లాయి వాసుదేవరావు, బాలక శ్రీనివాసరావు, ప్రియా వేణుగోపాల్, మొగిలిపురి రామకృష్ణ, శమల్ల రాజబాబు, భగవాన్ బెహరా, శ్రీధర్ సమంతో, మన్మధరావు, ఉపాధ్యాయ ప్రగతి కార్యవర్గ సభ్యులు మొర్రి గోపి, తదితరులు పాల్గొన్నారు.

## బూత్ లెవల్ ఏజెంట్లకు ఎస్ఐఆర్‌పై అవగాహన అవసరం

### ఎమ్మెల్యే, పియుసి కమిటీ చైర్మన్ కూన



ఆమదాలవలస, జూన్ 13 (ప్రభాతవార్త):

భారత ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో ఆమదాలవలస నియోజకవర్గానికి సంబంధించిన బూత్ లెవల్ ఏజెంట్లకు సర్ పైన ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే, రాష్ట్ర పీయూసీ కమిటీ చైర్మన్ కూన రవికుమార్ హాజరై పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో బూత్ లెవల్ ఏజెంట్ల పాత్ర అత్యంత కీలకమైందని అన్నారు. ఓటరు జాబితాల పరిశీలన, కొత్త ఓటర్ల నమోదు, మార్పులు-చేర్పులు, అభ్యంతరాల పరిష్కారం వంటి అంశాల్లో పూర్తిగా అవగాహన చేసుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఎసఐఆర్ (స్పెషల్ ఇంటెన్సీ రివిజన్) ప్రక్రియపై ఎన్నికల అధికారులు సమగ్రంగా వివరించి, ఓటరు జాబితాలను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించడంలో తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. బూత్ లెవల్ ఏజెంట్లు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా అధికారులు సహకరించాలని కోరారు. సదస్సులో వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ చింతాడ రవికుమార్, జనసేన నుంచి పైడి మురళీమోహన్‌రావు, బిజెపి నుంచి చింతాడ అప్పారావు, కాంగ్రెస్ నుంచి మాజీ ఎంపీపీ బొడ్డేపల్లి గోవింద గోపాల్, ఇతర పార్టీ నాయకుడు, ఎలక్షన్ డిటి దువ్వాడ అమర్నాథ్, నాలుగు మండలాల తహసిల్దార్లు, ఆరఐ కిషోర్, వివిధ పార్టీల కార్యకర్తలు, అధికారులు, వివిధ రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి 'జలరక్షణ' కార్యక్రమం ప్రారంభించాల్సిందే : కలెక్టర్



వీరఘట్టం, జూన్ 13 ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగా జలరక్షణ కార్యక్రమాన్ని ఆదివారం నుంచే ప్రారంభించాలని కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి శనివారం అధికారులను ఆదేశించారు. జిల్లాలోని నీటి వనరులు, చెరువుల సంరక్షణే ధ్యేయంగా ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు. కావున చెరువుల హద్దుల గుర్తింపుపై తహశీల్దార్లు, ఎంపీడీఓలు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. సోమవారం రోజు ప్రతి మండలంలోని ఒక గ్రామంలో కచ్చితంగా అమలు కావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో జలధార, జలహారతి కార్యక్రమాల అమల్లో జిల్లా ముందంజలో ఉందని, ఇందుకు కృషి చేసిన అధికారులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. తహశీల్దార్లు, ఎంపీడీఓలు, జలవనరుల శాఖ ఇంజినీర్లు, డ్వామా ఏపీఎంలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆదివారంలోగా జిల్లాలోని అన్ని గ్రామాల్లోనూ చెరువుల హద్దుల సర్వే ప్రక్రియను పూర్తి చేసి, సోమవారం నాటికి క్షేత్రస్థాయి పనులను ప్రారంభించాలని ఆదేశించారు. ఈ హద్దుల ప్రక్రియలో ఎటువంటి ఒత్తిడిలకు గురికావద్దని, సమస్యలు తలెత్తితే వాటిని తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. మండల పరిధిలోని చెరువుల హద్దుల గుర్తింపుపై తహశీల్దార్లు, ఎంపీడీఓలు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అన్నారు. ప్రతి గ్రామంలోనూ ఏ చెరువుకు హద్దులు నిర్ణయించారో దానికి సంబంధించిన నివేదికను (గ్రామం పేరు, చెరువు పేరు, హద్దుల వివరాలతో సహా) ఆదివారంలోగా ఖరారు చేయాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయి ఫొటోలను గ్రూపుల్లో పోస్ట్ చేసే పూర్తి బాధ్యతను ఎంపీడీఓలకే అప్పగిస్తున్నట్లు కలెక్టర్ తేల్చిచెప్పారు. సమావేశంలో ఇంచార్జి జేసీ పవార్ స్వప్నిల్ జగన్నాథ్, డ్వామా పీడీ కె.రామచంద్రరావు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, జలవనరుల శాఖ ఇంజినీర్లు , తదితరులు పాల్గొన్నారు.



## అవసరం ఉన్న చోట పనులు చేపట్టాలి

కోటబొమ్మాళి, జూన్ 13, ప్రభాతవార్త:

మండలం నిమ్మాడ పంచాయతీలోని అన్ని గ్రామాల్లో మర్మమత్తులకు గురైన రోడ్లు, డ్రైనేజీలను గుర్తించి అవసరం ఉన్న చోట వెంటనే పనులు ప్రారంభించాలని మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్ పంచాయతీ రాజ్ అధికారులను ఆయన ఆదేశించారు. శనివారం మండలం నిమ్మాడ, రాజపురం గ్రామాల్లో ఆయన పర్యటించి రోడ్లు, డ్రైనేజీలను ఆయన పరిశీలించారు. పలు కాలనీలకు చెందిన ప్రజలు రోడ్లు, డ్రైనేజీలు మరమ్మత్తులకు గురయ్యాయని బాగుచేయాలని హరిప్రసాద్‌కు కోరగా ఆయన స్పందించి వెంటనే పనులు చేపట్టాలని పంచాయతీరాజ్ సిబ్బందికి సూచించారు. నిమ్మాడ మాజీ సర్పంచ్ కింజరాపు సురేష్, పీఆర్ సిబ్బంది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## పలాసలో వైసీపీ మహా నిరసన ర్యాలీ విజయవంతం

పలాస, జూన్ 13 ప్రభాతవార్త




కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ పలాస పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా నిరసన ర్యాలీ విజయవంతంగా ముగిసింది. నియోజకవర్గం నలుమూలల నుంచి భారీ సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పాల్గొన్నారు. వైఎస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధనరావు, మరియు పలాస మండల వైసీపీ అధ్యక్షులు దువ్వాడ రవి ఉమ్మడిగా శనివారం విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆదేశాల మేరకు ఈ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు.

## ట్రిపుల్ ఐటీకి 13 మంది విద్యార్థుల ఎంపిక

వీరఘట్టం, జూన్ 13 ప్రభాతవార్త:

వీరఘట్టం మండలం నుండి ట్రిపుల్ ఐటీకి 13 మంది విద్యార్థులు అర్హత సాధించి ఎంపికైనట్లు డిప్యూటీ డిఇఓ పర్రి కృష్ణమూర్తి, మండల విద్యాశాఖ అధికారులు డి.గౌరనాయుడు, ఆర్.ఆనందరావులు శనివారం విలేకరులకు తెలిపారు. నీలానగరం హైస్కూల్ నుండి కొండపల్లి హరి వెంకట సాయి వరప్రసాద్ (ఒంగోలు), కనకల కస్తూరి (శ్రీకాకుళం), కనకల లోకేష్ (ఒంగోలు) ఎంపికయ్యారు. అలాగే బిటివాడ హైస్కూల్ నుండి కది విజయ (ఒంగోలు) ఎంపికైంది. అదే విధంగా తెట్టంగి హైస్కూల్ నుండి కె.జ్యోత్స్న (శ్రీకాకుళం) ఎం.ప్రసన్న కుమారి (శ్రీకాకుళం), వి.మౌనిక (శ్రీకాకుళం)లు అర్హత సాధించారు. అదేవిధంగా తలవరం హైస్కూల్ నుండి బి.త్రివేణి (నూజివీడు), పి.గోవింద (ఒంగోలు), ఎల్.కిరణ్ సాయి (ఒంగోలు), ఎస్.గాయత్రి (శ్రీకాకుళం), కె.హరిప్రియ (శ్రీకాకుళం), డి.పవిత్ర (శ్రీకాకుళం)ల ట్రిపుల్ ఐటికి ఎంపికైనట్లు వారు తెలిపారు. వీరందరికీ ఆయా హై స్కూళ్ల ప్రధానోపాధ్యాయులు జి.రవి ప్రసాద్, సిహెచ్ రత్నాకరరావు, దూసి నాగమణి, ఎస్.రాజ్యలక్ష్మిలు ప్రత్యేకంగా అభినందనలు

## విధ్వంసం నుంచి వికాసంలో...



కోటబొమ్మాళి, జూన్ 13, ప్రభాతవార్త:

రాక్షస పాలన విధ్వంసం నుంచి వికాసంలోకి వచ్చి కూటమి ప్రభుత్వం రెండేళ్ళు పూర్తి చేసుకొని గ్రామాల అభివృద్ధి, ప్రజలకు సంక్షేమ పథకాలు అందించటం జరిగిందని మండలం కురుడు పంచాయతీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నాళ్ళ ఆదినారాయణ (చిన్ని) అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ళు పూర్తి ఆయన సందర్భంగా శనివారం మండలం కురుడు పంచాయతీ చౌదరికొత్తూరు గ్రామంలో టిడిపిశ్రేణులతో కలిసి కేకును కట్చేసి ఆనందం వ్యక్తంచేశారు. కూటమి ప్రభుత్వం ఈ రెండేళ్లలో కురుడు పంచాయతీలో సీసీరోడ్డు, డ్రైనేజీలు, మం చినీరు తదితర పనులు చేపనులు చేపట్టడంతోపాటు అర్హుల లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో టెక్కలి నియోజకవర్గం టిఎస్టీయుసీ అధ్యక్షుడు జి. నర్సింగరావు, వాన భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.



## పల్లెల్లో ప్రగతి పరుగులు : కోండ్రు

రాజాం, జూన్ 13, ప్రభాతవార్త:

సీఎం చంద్రబాబు చేసిన సంస్కరణలతో ప్రజలంతా సుబిక్షంగా ఉన్నారని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజాం మండలం గుయ్యాలవలసలో నూతన పంచాయతీ కార్యాలయం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నేడు కూటమి పాలనలో పల్లెలు ప్రగతి పరుగులు పెడుతోందన్నారు. సీఎం చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రాన్ని మళ్లీ సంక్షేమం అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారన్నారు. రెండేళ్లలో అర్హులైన ప్రతీ ఇంటికీ తల్లికి వందనం, పెన్షన్లు, అన్న క్యాంటీన్లు పునరుద్ధరన, మెగా డీఎస్సీ నిర్వహణ, తదితర అంశాలు అమలు చేశారన్నారు. ప్రజలకి ఇచ్చిన మాట కోసం రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని తెలిపారు. గత రెండేళ్లలో రాజాం నియోజకవర్గం రూపురేఖలు మార్చామన్నారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## హడ్డుబంగి గెడ్డకు మహర్దశ



కొత్తూరు, జూన్ 13 (ప్రభాతవార్త):

హడ్డుబంగి గెడ్డలో పూడిక పేరుకుపోవడంతో పాటు తుప్పలు పెరిగి నీటి ప్రవాహం నిలిచిపోయింది. దీనివల్ల స్థానిక రైతులు సాగునీరందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సాగునీటి సమస్యను కొత్తూరు మండల వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీవర ప్రసాద్‌రావు దృష్టికి వెళ్లగా రైతుల ఇబ్బందులను ఆలకించిన లోతుగడ్డ తక్షణమే స్పందించారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలుపుతూ, ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో హడ్డుబంగి గెడ్డలో పూడికతీత పనులను ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు. కొత్తూరు నీటి సంఘం అధ్యక్షులు గోగుల చిట్టిబాబు, ఉపాధ్యక్షులు ఆనందరావు, కర్లమ్మ నీటి సంఘం అధ్యక్షులు బోర శ్రీరాములు, ఉపాధ్యక్షులు పడాల వెంకటకృష్ణ, మాజీ సర్పంచ్ లోతుగెడ్డ తాతబాబు, నీటి సంఘం డైరెక్టర్ సారిపిల్లి నాగభూషణరావు, లంకవలస సూర్యనారాయణ, మండల తెలుగు యువత జనరల్ సెక్రటరీ చోడవరపు జ్ఞానేశ్వరరావు, గోగుల రామకృష్ణబాబు, లోతుగెడ్డ వెంకటరమణ, లోతుగెడ్డ ఆంజనేయులు, ఫీల్డ్ అసిస్టెంట్ ఎల్. శ్రీనివాసరావు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## వ్యవసాయ యాంత్రీకరణతో రైతులకు మేలు : ఎమ్మెల్యే

పలాస, జూన్ 13, ప్రభాతవార్త:




వజ్రపుకొత్తూరు మండలంలోని ఎఫ్‌పీఓ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ సాగు యంత్రాల బ్యాంకు 'కస్టమ్ హైరింగ్ సెంటర'ను పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులకు ఆధునిక వ్యవసాయ యంత్రాలు అందుబాటులోకి రావడం వల్ల సాగు ఖర్చులు తగ్గడంతో పాటు వ్యవసాయ పనులు వేగవంతంగా పూర్తవుతాయని తెలిపారు. చిన్న, సన్నకారు రైతులు ఖరీదైన వ్యవసాయ యంత్రాలను కొనుగోలు చేయలేని పరిస్థితుల్లో కస్టమ్ హైరింగ్ సెంటర్ ద్వారా తక్కువ అద్దెకు యంత్రాలను పొందడం ఎంతో ప్రయోజనకరమని పేర్కొన్నారు. అనంతరం కస్టమ్ హైరింగ్ సెంటర్‌లో అందుబాటులో ఉన్న వివిధ వ్యవసాయ యంత్రాలను ఎమ్మెల్యే పరిశీలించి, వాటి వినియోగంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబురావు, ఎంపీడీఓ, వ్యవసాయ శాఖ అధికారులు, వెలుగు సిబ్బంది ఎఫ్‌పీఓ ప్రతినిధులు, వజ్రపుకొత్తూరు మండల అధ్యక్ష కార్యదర్శులు ఇతర ముఖ్య నాయకులు, స్థానిక నాయకులు, రైతులు , ప్రజలు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రపంచ సాఫ్ట్‌బాల్ దినోత్సవం

శ్రీకాకుళం, జూన్ 13 ప్రభాతవార్త :

ప్రపంచ సాఫ్ట్‌బాల్ దినోత్సవ వేడుకలను స్థానిక క్రిస్టల్ ప్యాలస్‌లో శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ కన్వీనర్ సూర శ్రీనివాసరావు మాట్లాడుతూ సాఫ్ట్‌బాల్ క్రీడకు జిల్లాలో మంచి ఆదరణ లభిస్తోందన్నారు. ఈ క్రీడను జిల్లాలో విస్తృతంగా అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. ప్రత్యేక అతిథిగా హాజరైన సీనియర్ న్యాయవాది, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ అన్నెపు భువనేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. క్రీడల ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని ఏర్పాటు చేయవచ్చని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర కన్వీనర్ ఎంవి రమణ మాట్లాడుతూ సాఫ్ట్‌బాల్ క్రీడ జిల్లాలో వేగంగా వ్యాప్తి చెందుతుందన్నారు. ఈ క్రీడ వల్ల ఆరోగ్యంతో పాటు ఉపాధి అవకాశాలు కూడా మెరుగవుతున్నాయని తెలిపారు. కేక్ కట్ చేసి వేడుక నిర్వహించారు. అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు మెట్ట తిరుపతరావు, సభ్యులు బి.శ్రీనివాస్, జి.రాజశేఖర్, పి.రమేష్, ఏ.రాజగోపాల్, సతీష్ రాయుడు, క్రీడాకారులు, శిక్షకులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హరిపురంలో ఘనంగా జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్

శ్రీకాకుళం, జూన్ 13 ప్రభాతవార్త:

మందస మండలం హరిపురం హైస్కూల్ గ్రౌండ్‌లో క్రీడా సంబరం ఘనంగా జరిగింది. 'మై టౌన్ న్యూస' మొబైల్ అప్లికేషన్ యాజమాన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి గ్రౌండ్ కబడ్డీ టోర్నమెంట్ ఉత్సాహభరితంగా సాగింది. పలాస నియోజకవర్గ సమన్వయకర్త వెంకన్న చౌదరి ముఖ్య అతిథిగా పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో దాగున్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీయడానికి ఇలాంటి టోర్నమెంట్లు ఎంతగానో దోహదపడతాయన్నారు.

14vzm15:14vzm15.qxd 13-06-2026 23:21 Page 1



# గిరిజన కుటుంబాలు ... టీడీపీ చేరికలంతా ఫేక్

## మంత్రి సంధ్యారాణిపై మాజీ డీసీఎం రాజన్నదొర ఫైర్



సాలూరు, జూన్13, ప్రభాతవార్త :

మండలం గిరిజన గ్రామాల్లో ఉన్న వందల కుటుంబాలు టీడీపీలో చేరిపోయారని చెప్తున్న మంత్రి సంధ్యారాణి మాటలన్ని అబద్దాలని మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర మండిపడ్డారు. శనివారం విలేక రుల ప్రెస్మీట్‌లో ఆయన మాట్లాడుతు కొత్త రోడ్లు ఓపినింగ్ అని భోజనాలు పెడతామని గిరిజనుల పిలిచి వారికి టీడీపీ కండువ కప్పి వందల కుటుంబాలు పార్టీలో చేరిపోయారని మంత్రి అండ్ కో బ్యాచ్ వ్యాఖ్యలను ప్రచారాన్ని విమర్శించారు. అలాగే పదవి పోతుం దని భయంతోనో వారానికి ఇంకా నెలకు ఒకసారి మంత్రి ఎక్కడికి వెళ్తే అక్కడికి ఎంతో కొంతమంది ప్రజలను టీడీపీ కండువా కప్పుకుంటూ ఇటువంటి ఫేక్ న్యూస్ ని క్రియేట్ చేయడం టీడీపీ అండ్ కో చేస్తుం టారని మా దగ్గర సమాచారం ఉందన్నారు. అంతేకాకుండా వైసీపీ మీటింగ్ లు పెట్టి చంద్రబాబు,పవన్ కళ్యాణ్, లకేష్ కు బండబూతులు తిట్ట లేదని కానీ టీడీపీ సమావేశాల్లో మా అధినేత మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని దరిద్రంగా తిడుతున్నారని అలాగే కొందరికి మద్యం,మాంసం తినిపించి ఇంకా డబ్బులు ఇచ్చి నామీద కూడ తప్పుగా మాట్లాడిస్తున్నారని మంత్రిపై ఆగ్రహించారు. అదే విధంగా మేం ఎప్పుడు వ్యక్తిగత విషయాల జోలికి వెళ్లలేదని ఇకపై వెళ్తే ఎలా ఉంటదో చూస్తారా అని మాజీ డిప్యూటీ సీఎం రాజన్నదొర హెచ్చరించారు. మండల నాయకులు దండి.శ్రీను, ముత్యాలనాయుడు,పెద్దిబాబు తదితరులు పాల్గొన్నారు.

**ఎన్నుపోటుకు రెండేళ్ల ర్యాలీ గ్రాండ్ సక్సెస్..**

చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్ల ర్యాలీ విజయవంతం చేసినందుకు నియోజకవర్గ ప్రజలకు పేరుపేరు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర అన్నారు. అలాగే వైయస్ కాంగ్రెస్ పార్టీపై ఇంతటి ప్రేమ చూపెట్టి నందుకు ధన్యవాదాలు తెలియజేశారు.

# విద్యాశాఖ మంత్రి గారు.. మీకు ఇది న్యాయమా?



రామభద్రపురం, జూన్ 13, ప్రభాత వార్త :

రామభద్రపురం మండలం వైఎస్ఆర్సిపి మండల యువజన అధ్యక్షుడు పత్తి గుల్ల ఎకనాథ్ ప్రజల తరుపున నిరసన తెలియచేస్తూ ఉమ్మడి ప్రభుత్వం నేటికీ రెండు సంవత్సరాలు పూర్తి చేసుకొని పాఠశాలలు ప్రారంభం అయ్యిన పథకాలు అమలు కాలేదు పిల్లలకు యూనిఫామ్, బ్యాగ్లు పుస్తకాలు, దరిచేరలేదు తల్లికి వందనశీ అకౌంట్ లో జామకాలేదు గత ప్రభుత్వం ప్రకటించిన పథకాలు సకలంలో అందించారు ఇప్పుడు ఈ ప్రభుత్వం చేతల ప్రభుత్వం గాని మాటల ప్రభుత్వం కాదు అన్నారు. ఇప్పుడు ప్రజల ముందు మాటల ప్రభుత్వం అనిపించుకున్నారు ఆశతో ఎదురు చూస్తున్న ప్రజలకు నిరాశ మిగిల్చారు ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రజలకు పథకాలు అమలు చేయాలి అని ప్రజలు తరపున కోరుచున్నారు.

# రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టిసారిస్తాం : తహసీల్దార్



చీపురుపల్లి , జూన్ 13, ప్రభాతవార్త :

చీపురుపల్లి మండలంలో నెలకొన్న రెవిన్యూ సమస్యలపై ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక దృష్టి సారిస్తామని చీపురుపల్లికి కొత్తగా నియమితమైన తాసిల్దార్ బి .సంతోష్ కుమార్ అన్నారు. శనివారం నాడు చీపురుపల్లి మండల తాసిల్దార్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించిన అనంతరం సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ప్రజాప్రతినిధుల సహకారంతోపాటు ప్రజలకు అవసరమైన సేవకు అందుబాటులో ఉంటామన్నారు. గతంలో చీపురుపల్లిలో డిప్యూటీ తాసిల్దార్ గా పనిచేసిన అనుభవం తనకుందన్నారు. ఇక్కడ తాసిల్దార్ పనిచేసిన డి ధర్మరాజు పార్వతీపురం మన్యం జిల్లా ప్రత్యేక ఉప కలెక్టర్గా ప్రమోషన్ పైన బదిలీ కావడంతో జిల్లాలో డిప్యూటీ తాసిల్దార హోదాలో పనిచేసిన సంతోష్ కుమార్ శాశ్వత తాసిల్దార్ గా చీపురుపల్లికి నియమం కావడం పట్ల సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు. లబ్ధిదారులు కూడా తమ సమస్యలు ఏమున్నా తన దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. డిప్యూటీ తాసిల్దార్గా పనిచేసిన కే, సూర్య కుమారి కాంతం ,చీపురుపల్లి ఆర్డీవో కార్యాలయంలో ఏవోగా పదోన్నతి పొందారు..

# వాగ్దేవి డిఫెన్స్ అకాడమీ విద్యార్థి నిఖిల్ ఎన్‌డీఏలో ఎంపిక



కొత్తవలస , జూన్ 13, (ప్రభాతవార్త):

మండలంలోని తుమ్మకాపల్లి వాగ్దేవి డిఫెన్స్ అకాడమీకి చెందిన విద్యార్థి చి. నిఖిల్ ఎన్‌డిఎ (నేషనల్ డిఫెన్స్ అకాడమీ )కు ఎంపిక కావడం కళాశాలకు గర్వకారణమని కళాశాల కరస్పాండెంట్ కోట్ని మహేశ్వర రావు అన్నారు. ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణకు మారుపేరు కళాశాలని అన్నారు. నిఖిల్ విజయానికి డిఫెన్స్ అకాడమీ అందించిన క్రమశిక్షణ, అధ్యాపకుల మార్గదర్శకత్వం ఎంతో తోడ్పడిందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం నిఖిల్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డైరక్టర్ ప్రవీణ్ కుమార్, ప్రిన్సిపల్ సతీష్ ,సురేష్, రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# జనం మెచ్చిన నాయకుడు ఎమ్మెల్యే పంచకర్ల



శృంగవరపుకోట,జూన్13,ప్రభాతవార్త

విశాఖ జిల్లా రూరల్ జనసేన పార్టీ అధ్యక్షులు,పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు జనం మెచ్చిన నాయకుడని ఎస్.కోట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ వబ్బిన సత్యనారాయణ కితాబు పలికారు. శనివారం ఎమ్మెల్యే పంచకర్ల జన్మదిన వేడుకలు సందర్భంగా విశాఖలో ఆయన నివాసంలో వబ్బిన కలుసుకుని సాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా జనసేన పార్టీ పిఏసీ మెంబర్,విశాఖ డీసీసీబీ చైర్మన్ కోన తాతారావు జన్మదిన వేడుకలు సందర్భంగా ఆయనను వబ్బిన కలుసుకుని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కొత్తవలస జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# నేడు వేపాడ మండల సమావేశం

వేపాడ ,జూన్ 13 ,ప్రభాతవార్త:

వేపాడ మండల సర్వసభ్య సమావేశం ఆదివారం ఉదయం 10.30 గంటలకు నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో సిహెచ్ సూర్యనారాయణ తెలిపారు. ఈ సమావేశానికి పూర్తి సమాచారంతో అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని ఆయన కోరారు.

# మోడల్ స్కూల్ ఐదుగురు విద్యార్థులు ట్రిపుల్ ఐటీకి ఎంపిక

కురుపాం, జూన్ 13, ప్రభాతవార్త:

కురుపాం ఏపీ మోడల్ స్కూల్ కు నుండి ఈ ఏడాది ట్రిబుల్ ఐటీ కి ఐదుగురు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రామలక్ష్మి తెలిపారు. ఆర్ జి యు కె టి 2026 సంవత్సరానికి సంబంధించి విడుదల చేసిన ఫలితాలలో ఆంధ్ర ప్రదేశ్ ఆదర్శ పాఠశాల కురుపాం నుండి 5 గురు విద్యార్థుల కు సెలెక్ట్ అయ్యారుఅన్నారు. ఎన్. శ్రీనిధి, ఎన్ మహిస్వాని దేవి, ఎ. సాయి ప్రత్యూష,ఎం.ఐశ్వర్యకు నూజివీడు ఐ ఐ ఐ టి కు ఎ. శ్రావ్య కు శ్రీకాకుళం ట్రిబుల్ ఐటీ కి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ రామలక్ష్మి తెలిపారు వీరికి ప్రిన్సిపాల్ పాఠశాల సిబ్బంది అభినందనలు తెలిపారు. కురుపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి పంట్ల రోహిత్ కుమార్ ట్రిపుల్ ఐటీ కి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు శంకరరావు తెలిపారు.

# ఏపీటీఎఫ్ ఉద్యమ నేత బాలకృష్ణమ్మకు ఘన నివాళులు



గరివిడి, జూన్ 13, ప్రభాత వార్త:

ఏపిటీఎఫ్ ఆవిర్భావ ముఖ్యుల్లో ఒకరు, ఉద్యమ నేత, మార్పు బాలకృష్ణమ్మ 96 వ జయంతి సందర్భంగా ఎపిటీఎఫ్ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఎపిటీఎఫ్ కార్యవర్గ సమావేశంలో బాలకృష్ణమ్మ చిత్రపటానికి ఎపిటీఎఫ్ రాష్ట్ర, జిల్లా నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను వక్తలు మననం చేసుకున్నారు. కార్యక్రమంలో ఎపిటీఎఫ్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పూర్వ అధ్యక్షులు యజ్ఞిపురపు సత్యం, రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఈశ్వర రావు, జిల్లా అధ్యక్షుడు ఎన్ వి పైడి రాజు, ప్రధాన కార్యదర్శి గంటా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి పత్రాలు తప్పనిసరి ఎస్సై కళాధర్

దత్తిరాజేరు, జూన్ 13, ప్రభాతవార్త :

రోడ్డుమీద వాహనాలు నడిపేటప్పుడు అన్ని పత్రాలు తప్పనిసరిగా ఉండాలని పెదమానాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ కళాధర్ తెలిపారు. శనివారం స్టేషన్ ముందు పలు వాహనాలను తనిఖీ చేశారు. వాహనాలకు సంబంధించి అన్ని పత్రాలు మీ వద్ద ఉండాలన్నారు. లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకోబడతామన్నారు . ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరిని తెలియజేశారు.

# గంజాయి నియంత్రణ, మహిళల భద్రతకు ప్రాధాన్యం

## జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్



నెల్లిమర్ల, జూన్ 13, ప్రభాతవార్త:

జిల్లాలో గంజాయి నియంత్రణ, మహిళల భద్రతల కు ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నట్లు జిల్లా ఎస్ పి ఏ ఆర్ దామోదర్ స్పష్టం చేశారు. జిల్లాలో శాంతి, భద్రతల పరిరక్షణ కు అన్ని వర్గాలు సహకరించాలని ఆయన పేర్కొన్నారు. శనివారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్ సందర్శించి నూతనంగా నిర్మించిన మహిళా పోలిసుల విశ్రాంతి భవనం, మహిళ కౌన్సిలింగ్ సెంటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్ లో రికార్డులు, శాంతి భద్రతల, గంజాయి నిర్మూలన, డ్రంక్ డ్రైవ్ విషయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ ఎ ఆర్ దామోదర్ విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతలు పరిరక్షణ,గంజాయి నిర్మూలన కు విశేషమైన కృషి చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా పటిష్టమైన నిఘాతో గంజాయి అక్రమ రవాణా, వినియోగం, అమ్మకం, కనుగొలు నివారించడం జరిగిందన్నారు. అంతేకాకుండా గంజాయి, మత్తు పదార్థాలు, సైబర్ నేరాలు, మహిళా, బాలికల వేధింపులు, రోడ్డు ప్రమాదాలు నివారించడానికి గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లోవిస్తృత ప్రచారంతో అవగాహన కల్పించి ప్రజలు, యువతీ, యువకుల్లో చైతన్యం తీసుకు రావడం జరిగిందన్నారు. జిల్లాలో గంజాయి అక్రమ రవాణా, సైబర్ నేరాలు, ఈవ్ టీజింగ్, మహిళలపై దాడులు వంటి సంఘటనలు జరిగినపుడు పోలీస్ శాఖ వెంటనే స్పందించి నిందితులను పట్టుకొని వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయడం జరుగుతుందని తెలిపారు. రోడ్డు ప్రమదాల నివారణకు ఎప్పటికప్పుడు మైనర్ డ్రైవింగ్, డ్రంక్ డ్రైవింగ్ వాహనం తనిఖీలు జరిపి రహదారి ప్రమాదాలు నివారణ చేస్తున్నామన్నారు. గంజాయి, మత్తు పదార్థాల నివారణ, సైబర్ నేరాలు నివారణకు ప్రజలు మరింత సహకరించాలని కోరారు. విద్యార్థులు, యువత గంజాయి, మత్తు పదార్థాలకు బానిస కాకుండా తలిదండ్రులు భాద్యతగా వారికి అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లా లో ఎక్కడైనా గంజాయి, మత్తు పదార్థాలు సమాచారం ఉంటే పోలీసులకు సమాచారం వెంటనే ఇచ్చి నిర్మూలన కు సహకరించాలని, శాంతి భద్రతలు పరిరక్షణ, గంజాయి, మత్తు పదార్థాలు నివారణలో జిల్లాను ప్రథమ స్థానం లో ఉంచడానికి కృషి చేస్తానని తెలిపారు. విజయనగరం ఇన్చార్జి డిఎస్పి సూరాడ రాఘవులు, భోగాపురం రూరల్ సిఐ జి రామకృష్ణ, ఎస్సై గోపాలరావు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం : వైసీపీ నేత వలిరెడ్డి



చీపురుపల్లి , జూన్ 13, ప్రభాతవార్త:

స్వచ్ఛందంగా యువకులు చేస్తున్న రక్తదానం ఇతరులకు ప్రాణదానంతో సమానంగా నిలుస్తుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార అధ్యక్షులు వలి రెడ్డి శ్రీనివాస నాయుడు అన్నారు. శనివారం నాడు ఆయన జన్మ దినోత్సవ సందర్భంగా పలువురు అభిమానులు స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉచిత రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. అంతకుముందు ఆయన జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని చీపురుపల్లిలోని శ్రీ శ్రీ కనకమాలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం స్థానిక పార్టీ కార్యాలయంలో అభిమానులు ఏర్పాటు చేసిన కేకు కటింగ్ జరిపి ఉచిత రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రెడ్ క్రాస్ మెంబర్ ధన్నాన సత్యం ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు వారి ఆధ్వర్యంలో అభిమానులు రక్తదానం చేశారు, అనంతరం శ్రీ కనకమహాలక్ష్మి కోవెలలో ప్రత్యేక పూజలు చేశారు, బాపూజీ వృద్ధాశ్రమంలో, ప్రభుత్వహాస్పిటల్ లో వృద్దులకు రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేసారు, ఈ కార్యక్రమం లో వైస్సార్ పార్టీ నాయకులు పతివాడరాజారావు, ఇప్పిలి గోవింద, గవిడి సురేష్, ముల్లు పైడిరాజు, రౌతు పైడిరాజు,కర్రోతు ప్రసాద్,కోరుకొండ దాలయ్య, గిరిడి రామదాసు,కంచుపల్లి అశోక్,గవిడి కల్కి, అంబటి లోకేష్,మల్లెంపూడి శ్రీను, ఇప్పిలి కృష్ణ, బలగ రమేష్, నాగచైతన్య,కిషోర్,బోడసింగి సత్యం,ఎల్లింటి శివ,కర్ణపు జగదీష్,రాము, సత్యం ఇతర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించారు : ఏఈ



చీపురుపల్లి, జూన్ 13, ప్రభాతవార్త:

పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సుమారు 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం జరుగుతున్న అదనపు నిర్మాణ సౌకర్యాల భవన నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించారని ఏపీఈడబ్ల్యు ఐ డి సి ఏ ఈ జాన్సన్ అన్నారు. శనివారం నాడు జరిగిన నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కొలతలు జరిపి ప్రభుత్వ నిబంధన ప్రకారం జరిపిన టెండర్లతో అనుసంధానముగా వాడిన మెటీరియల్ తో పాటు కొలతలను కూడా చూసి ఆయన అభినందించారు. ప్రభుత్వ నిబంధన మేరకు గడువు వ్యవధిలోపు పనులను పూర్తి చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంట్రాక్టర్ తుమ్మల గణేష్ కుమార్ చౌదరి, సైట్ ఇంజనీర్ ఎన్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# గరివిడి పోలీస్ స్టేషన్‌ని సందర్శించిన ఎస్పీ దామోదర్



గరివిడి ,జూన్ 13, ప్రభాత వార్త

జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర రావు శనివారం సాయంత్రం గరివిడి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. స్టేషన్ రికార్డులను పరిశీలించారు. పరిసరాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. పలు అంశాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుండటాన్ని ఎస్పీ సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రధానంగా గంజాయి , మాదకద్రవ్యాల నివారణపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. మహిళల భద్రత కోసం తీసుకుంటున్న చర్యలను క్షేత్రస్థాయిలో కి తీసుకెళ్లాలని ఆదేశించారు. ఎస్ పి సందర్శనలో చీపురుపల్లి డిఎస్పీ సూరాడ రాఘవులు, సర్కిల్ ఇన్స్పెక్టర్ జి.శంకర రావు, గరివిడి ఎస్ఐ లోకేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ లేని వాహనాలు స్వాధీనం

రామభద్రపురం, జూన్ 13, ప్రభాత వార్త

రామభద్రపురం మండల పరిధిలోని రొంపల్లి గ్రామంలో శనివారం తెల్లవారుజామున బొబ్బిలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్. శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్లు, ఎటువంటి పత్రాలు లేని 11 వాహనాలను సీజ్ చేశారు. అలాగే బొబ్బిలి టౌన్, రూరల్కు చెందిన చాలా మంది పోలీసులు క్షుణ్ణం గా ప్రతీ ఇంటికి వెళ్లి సోదాలు నిర్వహించారు. గ్రామంలో ఎటువంటి అపరిచిత వ్యక్తులైనా వచ్చారా అనే కోణంలో కూడా వీరు సోదాలు నిర్వహించారు. అలాగే గంజాయి, నాటుసారా ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉన్నారేమోనన్న కోణంలో కూడా ఈ సోదాలు నిర్వహించినట్టు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా బొబ్బిలి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలంతా ఐకమత్యంతో ఎన్నిలు స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేటట్టు సూచించారు. అనంతరం పోలీసులు గ్రామంలో పరేడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ వి జ్ఞానప్రసాద్, బాడంగి ఎస్ఐ సూర్యకుమారి, ఏ ఎస్ ఐ ఆర్ అప్పారావు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఈగల్ టీంతో కలిసి కార్డెన్‌సెర్చ్ ఆపరేషన్ : టౌన్ సీఐ



సాలూరు, జూన్13 ప్రభాతవార్త :

సాలూరు పట్టణ బంగారమ్మ కాలనీలో పట్టణ సీఐ అప్పలనాయుడు శనివారం ఉదయం ఈగల్ టీంతో కలిసి కార్బన్ అండ్ చర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఎస్.వి. మాధవరెడ్డి ఆదేశాల మేరకు సంకల్పం అండ్ అభ్యుదయం - 2 ప్రోగ్రాం చేసామన్నారు. అలాగే గంజాయి ఇంకా అసంఘిక కార్యక్రమాల నియంత్రణపై ప్రత్యేక తనిఖీలు చేపట్టామన్నారు. అంతేకాకుండా మాదక ద్రవ్యాల నిర్మూలనపై అక్కడ స్థానికులతో ప్రతిజ్ఞ చేయించామన్నారు. అదేవిధంగా డ్రోన్ సర్వైలెన్స్ అలాగే వీడియో గ్రాఫీ ద్వారా పూర్తిగా చిత్రీకరించామని క్లారిటీ ఇచ్చారు. పట్టణ పోలీస్ ఇంకా ఈగల్ టీమ్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థినికి ఐఐటీకి ఎంపిక

పాచిపెంట, జూన్ 13, ప్రభాతవార్త :



SUDEEPAYAMANI 572

పాచిపెంట గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో 10వ తరగతి పరీక్షల్లో 572 మార్కులు సాధించిన సుంకి జన్నీ సుదీపాయా మని కి నూజివీడు ట్రిబుల్ ఐటీ కళాశాలలో సీటు మంజూరైన ఎంఈఓ టు పి సతీష్ కుమార్ తెలిపారు. మండలంలో కేసలి గ్రామానికి చెందిన విద్యార్థిని అని తెలిపారు. పాఠశాల తరపున హెచ్ఎం తోపాటు సిబ్బంది విద్యార్థినికి మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, సతీష్ కుమార్ అభినందనలు తెలియజేశారు.



# ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే కోళ్ల విరాళం

శృంగవరపుకోట,జూన్13,ప్రభాతవార్త

కొట్టాం గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న శ్రీదుర్గాలమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి పదివేల రూపాయలు విరాళాన్ని అందించారు.

విజయనగరం పార్వతీపురం మన్యం 25 వార్త

# పి. కోనవలస చెక్ పోస్టు ఆకస్మిక తనిఖీ



పాచిపెంట ,జూన్ 13 ప్రభాతవార్త:

పార్వతీపురం మన్యం జిల్లా, పాచిపెంట పోలీస్ స్టేషన్ ను ఏఎస్పీ మనీషా రెడ్డి శనివారం సాయంత్రం ఆకస్మి కంగా సందర్శించి, తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో భాగం గా పోలీసు స్టేషను ఆవరణాన్ని, స్టేషన్‌లోని లాకప్,ప్రా పర్టీ రూం,రిసెప్షన్ కౌంటర్‌లను పరిశీలించారు. పోలీసు స్టేషన్లలో పెండింగ్ లో ఉన్న కేసులు,ఇటీవలి కాలంలో నమోదు కాబడిన ముఖ్యమైన కేసులకు సంబంధించిన దర్యాప్తులో భాగంగా కేసు ఫైల్స్ ను, పెండింగ్ ట్రయల్లో ఉన్న కేసులు, స్టేషన్ లో నిర్వహిస్తున్న వివిధ రకాల రికార్డులను పరిశీలించి, నిర్వహణ సక్రమంగా ఉండాలని ఆదేశించారు. అనంతరం గంజాయి,నాటుసారా,ఇతర అసాంఘిక కార్యకలాపాలు, రవాణా నియంత్రకు నిఘ ప్రతిష్టలు చేయాలని మనీషా రెడ్డి, ఆదేశించారు. చెక్ పోస్ట్ వద్ద వాహన తనిఖీ లు ఏవిధంగా చేపడుతున్నది,ఎంతమంది సిబ్బంది విధుల్లో ఉంటున్నది సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అంతరాష్ట్ర చెక్‌పోస్టు కావడంతో చెక్పోస్ట్ వద్ద, ఇతర రాష్ట్రాల నుండి వచ్చేపోయే వాహనాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, తనిఖీలను క్షుణ్ణంగా చేపట్టాలని, విధులను అప్రమత్తంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. బోర్డర్ చెక్పోస్ట్ వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేస్తూ నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశిస్తూ, వాహనాల తనిఖీ, సిబ్బంది హాజరు రిజిస్టరులను పరిశీలించారు. అదేవిధంగా, చెక్ పోస్ట్ చుట్టుపక్కల వున్న చిన్న,చిన్న రహదారుల మీద కూడా ద్రుష్టి సారించాలని సిబ్బందిని ఏఎస్పీ ఆదేశించారు. అనంతరం చెక్ పోస్ట్ వద్ద ఏర్పాటు చేసిన సిసి కెమారాలను,వాటి పనితీరును పరిశీలించారు.

# ఎరువులకి ఇన్ని ఆంక్షలా ..అన్నదాతలు విలవిల



దత్తిరాజేరు, జూన్ 13, ప్రభాతవార్త :

రైతే రాజు రైతు దేశానికి వెన్నుముక రైతు లేని రాజ్యాలు లేవని ఎన్నికల్లో గొప్పలు చెప్పిన రాజకీయ పార్టీలు రైతుకు కనీస అవసరం తీర్చడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు ఖరీఫ్లో విత్తనాలు ఎరువులు కోసం ప్రభుత్వం ఎన్నో ఆంక్షలు పెడుతున్నారని అన్నదాతలు అంటున్నారు యాప్ అంటారు ఆన్లైన్ అంటారు రైతులు కార్యాలయం చుట్టూ తిరుగుతున్న ఎరువులు ఇవ్వడం లేదన్నారు పంటకు ఎరువు వేయకపోతే దిగుబడి రాదని రైతులు అంటున్నారు ప్రైవేట్ దుకాణం వద్దకు వెళ్లిన యాప్ లో నీ పేరు ఉంటే ఎరువులు ఇస్తాము కానీ లేకపోతే ఇవ్వమని ప్రైవేట్ డీలర్లు మొఖం మీద చెప్పేస్తున్నారన్నారు సంక్షేమ అభివృద్ధి రెండు కళ్ళు లాంటివని నాయకులు చెబుతుంటారు ఆ రెండు కళ్ళు ను రాజకీయ నాయకులు చేత్తో పొడి చేస్తున్నారని ప్రజలు రైతులు అంటున్నారు రైతులు ఏ ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరగకుండా గ్రామంలోని రైతు సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేశామని అందులో వ్యవసాయ గ్రామ స్థాయికి అధికారులు నియమించి మీకు సేవలు అందిస్తారని ప్రభుత్వాలు ఘోషిస్తున్నాయి ఎరువులు కోసం రైతులు భూములు ఆన్లైన్ చేసుకోవడానికి రైతు సేవా కేంద్రానికి ఎప్పుడు వెళ్లిన తాళం వేసుకుంటుందని రైతులంటున్నారు రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ సహాయకురాలు ఎవరని చాలామంది రైతులకు తెలియదు అంటున్నారు విత్తనాలు పంచినప్పుడు ఎరువులు పంచినప్పుడు ఆమె కనిపిస్తారని సంవత్సరానికి రెండు రోజులు మాత్రమే రైతులకు అందుబాటులో ఉంటారు అన్నారు రైతులకు ఎటువంటి సలహా చూచున్న అందడం లేదని రైతును వాపోతున్నారు ఎప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధిని స్పందించి విత్తనాలు ఎరువులు రైతు సేవా కేంద్రంలో ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుచున్నారు.

# ట్రిపుల్ ఐటీకి ఆరుగురు విద్యార్థులు ఎంపిక

వేపాడ, జూన్ 13 ,ప్రభాతవార్త:

బక్కు నాయుడుపేట ఆదర్శ పాఠశాల విద్యార్థులు ట్రిపుల్ ఐటీ ఫలితాలలో సత్తా చాటారని ప్రిన్సిపల్ రావాడ ఈశ్వరరావు శనివారం విలేకరులకు తెలిపారు. ఈ పాఠశాలకు చెందిన ముమ్మన కోమలి, సిమ్మ కుసుమ, పోతురాజు విజయశ్రీ, జొన్నపల్లి ముత్యాల నాయుడు , గోకేడ ఎర్రమ్మ, మండల లాస్య ఎంపిక అయ్యారని తెలిపారు. ఈ ఫలితాలు పాఠశాలకు ఎంతో గర్వకారణమని, ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ బిటెక్ కోర్సు పూర్తి చేయడానికి విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల పాలిట ఇది ఒక వరమని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ , సిబ్బంది అభినందించారు.

# బొడ్డవర-ధారపర్తి రోడ్డు శంకుస్థాపనకు ఏడాది పూర్తి



శృంగవరపుకోట,జూన్13,ప్రభాతవార్త:

బొడ్డవర జంక్షన్ నుంచి కొండ ప్రాంతంలో ఉన్న దారపర్తి వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి సంభందించి శంకుస్థాపన చేసి ఏడాది పూర్తయింది. కాని ఇప్పటి వరకు నిర్మాణ పనులు ఎందుకు ప్రారంభం కాలేదు. బొడ్డవర నుంచి దారపర్తి వరకు 11కిలోమీటర్ల మేర బీటీ నిర్మాణ పనులు చేపట్టవలసి ఉంది. దీనికి సంబంధించి ప్రభుత్వం దాదాపు 11కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసింది. ఇక అంతా బాగానే ఉంది. మరి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడంలో ఎందుకు జాప్యం జరుగుతోందో అనే విషయానికొస్తే అసలు అడ్డంకి అటవీశాఖ అనే చెప్పాలి. రోడ్డు నిర్మాణ పనులు చేపట్టవలసి ఉన్న పలు ప్రాంతంలో అటవీశాఖకు సంభందించిన భూములు ఉన్నాయి. ఇక రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలంటే అటవీశాఖ అనుమతులు కావల్సి ఉంది. ఇందుకు రోడ్డు నిర్మాణానికి ముఖ్యంగా అటవీశాఖ అడ్డంకిగా మారిందని తెలుస్తోంది. మరి శంకు స్థాపన చేసి ఏడాది దాటినా కేంద్ర రాష్ట్ర ప్రజా ప్రతినిధులు అటవీశాఖ నుంచి అనుమతులు సాధించడంలో విఫలమయ్యారనే పలు విమర్శలు ప్రజల నుండి గట్టిగా వినవస్తున్నాయి. పెద్ద పెద్ద గుంతలతో ఏర్పడిన రోడ్డు గుండా ప్రయాణించాలంటే నరకాన్ని చవిచూడాల్సి వస్తుందని ఇటు మైదాన అటు గిరిజనప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు స్పందించి అటవీశాఖ నుంచి త్వరగా అనుమతులు వచ్చేలా కృషి చేసి పూర్తి స్థాయిలో రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# జలధార--జలహారతి కార్యక్రమంపై వీడియో కాన్ఫరెన్స్



విజయనగరం, జూన్ 13: ప్రభాతవార్త

జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అమలు జరుగుతున్న జలధార--జలహారతి కార్యక్రమాల పురోగతిపై శనివారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశంలో జిల్లాలో చేపడుతున్న పనుల పురోగతి, భూగర్భ జలాల పరిరక్షణ చర్యలు, తాగునీటి వనరుల అభివృద్ధి, నీటి సంరక్షణ చర్యలపై సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి పాల్గొని జిల్లాలో జలధార--జలహారతి కార్యక్రమం అమలు స్థితిగతులను వివరించారు. అదేవిధంగా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఐఓపీహా పిడి శారదా దేవి, ఇరిగేషన్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గోవింద రావు, గ్రౌండ్ వాటర్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ దినకర్, తదితరులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటీకి విద్యార్థులు ఎంపిక

బలిజిపేట , జూన్ 13 ప్రభాతవార్త:

మండలంలో అరసాడ గ్రామశీ నకు చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాలుగు సీట్లు రావడం అరసాడ పాఠశాలలో కొత్త అధ్యాయం ప్రారంభమైందని ఉపాధ్యాయులు గ్రామస్తులు కొనియాడుతున్నారు. పి సునీత ఎం నికిత, జి శిరీష టీ కులదీప్ లకు ట్రిబుల్ ఐటీ సీట్లు వచ్చాయని వారు తెలియజేశారు. ఇలా రావడం పై తల్లిదండ్రులు గ్రామస్తులు ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

# ట్రిపుల్ ఐటికి గరివిడి ఉన్నత పాఠశాల విద్యార్థులు



గరివిడి, జూన్ 13, ప్రభాత వార్త:

గరివిడి ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన చేబోలు సూర్య ప్రకాష్, రెడ్డి రేష్మ శ్రీ అనే ఇద్దరు విద్యార్థులు శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీ లోప్రవేశానికి అర్హత సాధించారు. అత్యుత్తమ ప్రతిభ తో విద్యార్థులు ట్రిపుల్ ఐటి లో సీట్లు సాధించడం పట్ల మండల విద్యాశాఖాధికారులు పోలుబోతు రామారావు, అప్పన్న, ప్రధానోపాధ్యాయిని ఎం.నిర్మల, పేరెంట్స్ కమిటీ చైర్మన్ రాంబాబు, విశ్రాంతి ఉపాధ్యాయులు ఏ సత్య శ్రీనివాస్ తదితరులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

